నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | మంగళవారం 8-6-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 257 | పేజీలు: 4 | వెల: రూ.1/-

రూ.150తో ప్రైవేట్‌గా టీకా వేసుకోవచ్చు!

న్యూఢిల్లీ: సొంత ఖర్చుతో వ్యాక్సినేషన్ చేయించుకునే వారికి వెసులుబాటు కల్పించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. సొంత ఖర్చుతో వ్యాక్సిన్ వేయించుకునే వారు రూ.150 చెల్లించి ప్రయివేట్ దవాఖానల్లో వేసుకోవచ్చునని చెప్పారు.

తాము 25 శాతం వ్యాక్సిన్లను ప్రైవేట్ దవాఖానలకు అందుబాటులో ఉంచామని తెలిపారు. కరోనాతో ఎంతో మంది ఆప్తులను కోల్పోయాం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన కుటుంబాల బాధను పంచుకుంటున్నట్లు తెలిపారు.

జగిత్యాల జిల్లా కోరుట్లలో మంత్రి కేటీఆర్ పర్యటన

జగిత్యాల, జూన్ 7:: జగిత్యాల జిల్లా కోరుట్లలో రాష్ట్ర మున్సిపల్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ పర్యటించారు. ఎస్కొని గుట్ట వద్ద పట్టణ ప్రగతి నిధులు రూ.1.83కోట్లతో నిర్మించిన పారిశుద్ధ్య వనరుల ఉద్యానవనాన్ని మంత్రులు కేటీఆర్, కొప్పులు ఈశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య వనరుల ఉద్యానవనంలో కేటీఆర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విద్యా సాగర్‌రావు, డాక్టర్ సంజయ్ కుమార్, జెడ్పీ ఛైర్మన్ దావ వసంత తదితరులు పాల్గొన్నారు.

రూ.500 కోట్లతో అన్ని మున్సిపాలిటీల్లో మార్కెట్లు : మంత్రి కేటీఆర్

హైదరాబాద్ , జూన్ 7: పల్లె ప్రగతి ద్వారా గ్రామాలు అద్భుతంగా తయారయ్యాయని, పట్టణ ప్రగతి ద్వారా పట్టణాలను

73.5 శాతం రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసిన ఎన్ హెచ్ఏఐ?

న్యూఢిల్లీ, జూన్ 7:భారతదేశంలో కరోనా వ్యాప్తి నేపథ్యంలో దేశవ్యాప్తంగా లాక్ డౌన్ అమలు చేశారు. ఈ లాక్ డౌన్ సమయంలో భారతదేశంలో జాతీయ రహదారి నిర్మాణం చాలా వేగంగా జరుగుతోంది. కేవలం రెండు నెలల్లో అంటే ఏప్రిల్-మే నెలలో దాదాపు 1,470 కిలోమీటర్ల జాతీయ రహదారి నిర్మాణం జరిగినట్లు రోడ్డు రవాణా ,రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపింది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ఏఐ) గత ఏడాది జరిగిన రోడ్డు నిర్మాణంతో పోలిస్తే ఇప్పుడు జరిగిన రోడ్డు నిర్మాణాలు దాదాపు 73.5 శాతం ఎక్కువ. గత సంవత్సరం కూడా ఈ రెండు నెలలు దేశవ్యాప్తంగా లాక్ డౌన్ అమలులో ఉంది. డేటా ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్ -మే మధ్య ఎన్‌హెచ్ఏఐ 847 కిలోమీటర్ల జాతీయ రహదారులను నిర్మించినట్లు రోడ్డు రవాణా,రహదారుల మంత్రిత్వ శాఖ పేర్కొన్నది.మరో 663 కిలోమీటర్ల జాతీయ రహదారి ప్రాజెక్టులకు గత నెల చివరి నాటికి ఆమోదించడం జరిగింది. 2020 -2021 ఆర్థిక సంవత్సరంలో, ఎన్‌హెచ్ఏఐ సుమారు 4,350 కిలోమీటర్ల రహదారి ప్రాజెక్టులను మంజూరు చేసింది. 2021- 2022 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ప్రారంభించాల్సిన హైవే ప్రాజెక్టు పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. 2021సంవత్సరం ప్రారంభంలో, ఎన్‌హెచ్ఏఐ విజయ్ పూర్,సోలాపూర్ మధ్య 25.54 కిలోమీటర్ల సింగిల్ లేన్ రహదారిని ఎన్‌హెచ్ 52 లో కేవలం18 గంటల్లో పూర్తి చేసి ప్రపంచ రికార్డు సృష్టించింది. ఈ రికార్డు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో కూడా నమోదు అయ్యింది. కూడా అద్భుతంగా తీర్చిదిద్దుతు న్నామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

కొత్త మున్సిపల్ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామని చెప్పారు. జగిత్యాల జిల్లాలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు.

మెట్‌పల్లిలో రూ. 2.50కోట్లతో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మిస్తున్నాం. కరోనా వల్ల ఆర్థిక సంక్షోభం తలెత్తింది. రూ.500 కోట్లతో అన్ని మున్సిపాలిటీల్లో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లు ఏర్పాటు చేస్తున్నాం. 138 మున్సిపాలిటీల్లో రూ.500 కోట్లు మార్కెట్ల కోసమే ఖర్చు చేస్తున్నాం. తెలంగాణ ఏర్పాటుకు ముందు 68 మున్సిపాలిటీలు ఉండేవి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మున్సిపాలిటీల సంఖ్య 142కు చేరింది. మౌలిక వసతులపైనా ప్రభుత్వం దృష్టిసారించింది. స్మశానవాటికల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించాం. మొదటి దశలో 71 మానవ వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంట్లు కడుతున్నాం. మానవ వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంట్లకు రూ.325 కోట్లు కేటాయిస్తున్నాం. మున్సిపాలిటీలకు ప్రతినెలా రూ.148 కోట్లు విడుదల చేస్తున్నామని' కేటీఆర్ పేర్కొన్నారు.

బాదుడే బాదుడు.. మరోసారి పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

న్యూఢిల్లీ, జూన్ 7: వరుసగా రెండో రోజు చమురు కంపెనీలు ఇంధన ధరలను పెంచాయి. జూన్‌లో గడిచిన ఏడు రోజుల్లో నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పైకి కదిలాయి. ఇప్పటికే ధరలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరగా.. తాజాగా లీటర్ పెట్రోల్‌పై 29 పైసలు, డీజిల్‌పై లీటర్‌కు 30 పైసలు పెంచాయి. తాజాగా పెంచిన ధరలతో దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ రూ.95.31, డీజిల్ రూ.86.22కు చేరింది. ముంబై మహానగరంలో లీటర్ పెట్రోల్ ధర రూ.101.52, డీజిల్ రూ.93.58కు పెరిగింది. కోల్‌కతాలో పెట్రోల్ రూ.95. 28, డీజిల్ రూ.89.0, చెన్నైలో పెట్రోల్ రూ. 96.71, డీజిల్ రూ.89.07, లక్నోలో పెట్రోల్ రూ.92.56, డీజిల్ రూ.86.62, జైపూర్‌లో పెట్రోల్ రూ.101.88, డీజిల్ రూ.95.81, నోయిడాలో పెట్రోల్ రూ.92.67, డీజిల్ రూ.86.70 కు చేరింది.

బెంగళూరులో పెట్రోల్ రూ.98.49, డీజిల్ రూ.91.41, భోపాల్‌లో లీటర్ పెట్రోల్ రూ.103.45, డీజిల్ రూ.94.79కు చేరింది. హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.99.05, డీజిల్ రూ.94కు చేరింది. గత నెలలో ఎన్నికల ఫలితాలు వెలువడిన నుంచి ఇప్పటి వరకు 20 సార్లు ధరలు పైకి కదిలాయి. పలు రాష్ట్రాల్లో లీటర్ పెట్రోల్ ధర రూ.వంద దాటింది. దేశంలో అత్యంత గరిష్ఠ స్థాయికి రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ జిల్లాలో లీటర్ పెట్రోల్ రూ.105 దాటింది. డీజిల్ ధర సైతం వందకు చేరువైంది. ప్రస్తుతం డీజిల్ లీటర్ ధర రూ.98 పలుకుతోంది. వరుసగా పెరుగుతున్న ఇంధన ధరలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

ఇప్పటిదాకా 24 కోట్లకు పైగా టీకా డోసులు అందించిన భారత ప్రభుత్వం

న్యూఢిల్లీ, జూన్ 7: కోవిడ్ పోరులో భాగంగా భారత ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యాధి నిర్ధారణ పరీక్షలు, సోకినవారి ఆచూకీ కనిపెట్టటం, తగిన చికిత్స అందించటం, వ్యాప్తి నివారణకు తగిన జాగ్రత్తలు పాటించడం, టీకాలివ్వటం వంటి ఐదు అంశాల ప్రాధాన్యంలో భాగంగా టీకాల మీద ప్రత్యేక దృష్టిసారించింది. భారత ప్రభుత్వం దేశవ్యాప్త టీకాల కార్యక్రమానికి అండగా ఉండి రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు టీకా డోసులు ఉచితంగా అందిస్తున్నది. అంతే కాకుండా ఉత్పత్తి, సరఫరాను పెంచటానికి అనేక చర్యలు తీసుకుంటున్నది.

మే 1న నుంచి మూడో దశ టీకాల కార్యక్రమాన్ని మరింత వేగంగా అమలు చేస్తున్నారు.

ఈ వ్యూహంలో భాగంగా ప్రతి నెలలో సెంట్రల్ డ్రగ్స్ లేబరేటరీ (సిడిఎల్) ఆమోదించిన ఉత్పత్తి సంస్థలలో తయారైన 50శాతం టీకా మందును కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. రాష్ట్రాలు మిగిలిన 50శాతం కొనుగోలు చేసుకోవచ్చు. ప్రభుత్వం అందించే టీకామందు మునుపటిలాగానే రాష్ట్రాలకు ఉచితంగా పంపిణీ జరుగుతుంది. భారత ప్రభుత్వం ఇప్పటిదాకా రాష్ట్రాలకు, కేంద్రపాలితప్రాంతాలకు 24 కోట్లకు పైగా (24,60,80,900) కోవిడ్ డోసులు ఉచితంగా అందజేసింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల దగ్గర ఇంకా 1.49 కోట్లకు పైగాటీకా డోసులు అందుబాటులో ఉన్నాయి.

ఫుల్ ట్రోలింగ్ : తొలి డోసు తీసుకున్న ములాయం

న్యూఢిల్లీ, జూన్ 7:సమాజ్‌వాదీ పార్టీ అధినేత ములాయం సింగ్ యాదవ్ సోమవారం కొవిడ్ వ్యాక్సిన్ తొలి డోసు తీసుకున్నాడు. గుర్‌గావ్‌లోని మేదంత దవాఖానలో ఆయన వ్యాక్సిన్ వేయించుకున్నారు. నేతాజీ వ్యాక్సిన్ తీసుకుంటున్న ఫొటో సోషల్ మీడియాలో రావడంతో నెటిజెన్లు అఖిలేష్‌ను ఫుల్లుగా ట్రోలింగ్ చేస్తున్నారు. జనవరి 2 వ తేదీన కేంద్రం టీకాలు వేస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ములాయం కుమారుడు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ వ్యాక్సిన్లకు వ్యతిరేకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'ఇది బీజేపీ వ్యాక్సిన్. ఇది నమ్మదగినది కాదు. కాబట్టి నేను ప్రస్తుతం టీకాలు తీసుకోవడం లేదు. మన ప్రభుత్వం ఏర్పడగానే అందరికీ ఉచిత వ్యాక్సిన్ వస్తుంది' అని వ్యాఖ్యానించారు.ములాయం సింగ్ యాదవ్ చాలా కాలంగా అరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఆరోగ్య క్షీణించడంతో గతేడాది ఆగస్టులో అతడిని మేదంత దవాఖానలో చేర్పించారు. మూత్ర ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న ములాయంకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఇటీవలనే ఆయన ఆరోగ్యం మెరుగుపడింది. దాంతో ఆయనకు వ్యాక్సిన్ తీసుకోవాల్సిందిగా వైద్యులు సూచించడంతో ఆయన సోమవారం నాడు తొలి డోసు తీసుకున్నారు.

నేతాజీకి టీకా తీసుకుంటున్న ఫొటో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అఖిలేష్ యాదవ్‌ను నెటిజెన్లు ట్రోలింగ్ చేయడం ప్రారంభించాడు. యూజర్లు అఖిలేష్ యాదవ్ ఫొటోను ట్యాగ్ చేసి.. మీ ప్రభుత్వం ఏర్పడిందా? అని ఒకరు అడగ్గా.. నేతాజీకి ఎస్పీ వ్యాక్సిన్ ఇచ్చారా? అని మరొక వినియోగదారు.. మీ తండ్రి మిమ్మల్ని విశ్వసించడం లేదు.. అందుకే ఆయన మోదీ ప్రభుత్వ వ్యాక్సిన్ తీసుకున్నారు అని ఇంకో నెటిజెన్ కామెంట్లు రాశారు.

కోలపూడి ప్రసాద్ మృతిపట్ల సీఎం కేసీఆర్ సంతాపం

హైదరాబాద్ , జూన్ 7: ఎంబీసీ సిద్ధాంతకర్త, సామాజిక అభ్యుదయవాది, కోలపూడి ప్రసాద్ (కోప్రా) మరణం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. తను నమ్మిన విలువల కోసం అహర్నిశలు పాటుపడిన కోప్రా మరణంతో, అత్యంత వెనక బడిన వర్గాలు తమలో ఒక గొప్ప మేధావిని కోల్పోయినట్టయిందని విచారం వ్యక్తం చేశారు. కోప్రా కుటుంబ సభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నెల్లూరు జిల్లాకు చెందిన కోలపూడి ప్రసాద్ గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం కన్నుమూశారు. మెదడు రక్త నాళాల్లో రక్తం గడ్డి చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కోప్రాకు భార్య నిర్మల, ఒక పాప ఉన్నారు.

ఎన్నికల హామీని నిలబెట్టుకున్న మంత్రి ఐకే రెడ్డి

నిర్మల్, జూన్ 7: : జౌలి గ్రామస్తుల దశాబ్దాల కల నెరవేరింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా మంత్రి స్వర్ణ ప్రాజెక్ట్ వద్ద రూ.90 లక్షల వ్యయంతో నిర్మించిన లో-లెవల్ కాజ్ వేను దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వర్ణ ప్రాజెక్ట్ నిర్మించినప్పుడే ఇక్కడ లో-లెవల్ కాజ్ వే నిర్మించి ఉండాల్సింది. కానీ వంతెన లేకపోవడంతో జౌలి గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు.

ఎన్నికల హామీ మేరకు గతేడాది లో-లెవల్ కాజ్ వే నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. ఏడాదిలోనే వంతెన నిర్మాణం పూర్తయిందని తెలిపారు. లో-లెవల్ కాజ్ వే అందుబాటులోకి రావడంతో జౌలి గ్రామస్తులకు ప్రత్యేకించి రైతులకు, విద్యార్థులకు దూర భారం తగ్గుతుందని వివరించారు.

సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని మంత్రి చెక్ డ్యామ్‌ల వల్ల వాగులు, వంకలు కొండల పైనుంచి వృథాగా పోతున్న నీటిని నిల్వచేసి రైతులకు ఉపయోగపడేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. నిర్మల్ నియోజకవర్గంలో ఎక్కువ చెక్‌డ్యామ్‌లు మంజూరు చేసుకున్నామన్నారు.

చెక్‌డ్యామ్‌ల వల్ల పరిసర ప్రాంతాల్లోని రైతుల కు భూగర్భ జలాలు పెరిగి వారికి సాగు నీటి కష్టాలు తీరనున్నాయని మంత్రి వెల్లడించారు.

డేరా బాబాకు కరోనా పాజిటివ్

చండీగఢ్, జూన్ 7: : డేరా బాబాగా పేరొందిన డేరా సచ్చా సౌధా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ ఆదివారం కరోనా పాజిటివ్‌గా పరీక్షలు చేసినట్లు జైలు అధికారులు తెలిపారు. తన ఆశ్రమంలోని ఇద్దరు సాధ్వినులపై డేరా బాబా అత్యాచారానికి పాల్పడినట్టు తేలడంతో 2017 ఆగస్టులో సీబీఐ కోర్టు ఆయనకు 20 ఏళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పిన విషయం తెలిసిందే. జైలు శిక్ష పడిన నాటి నుంచి ఆయన రోహ్తక్‌లోని సునేరియా జైల్లోనే శిక్ష అనుభవిస్తున్నారు. ఈ క్రమంలో కడుపు నొప్పి ఉందని చెప్పడంతో రోహ్తక్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (పీజీఐఎంఎస్)లో పరీక్షలు చేయించారు.

అనంతరం అక్కడి నుంచి మెదాంత దవాఖానాకు కొవిడ్ పరీక్షలకు తరలించారు. ఫలితాల్లో పాజిటివ్‌గా తేలిందని అధికారులు పేర్కొన్నారు. గత నెలలోనూ డేరా బాబా లోబీపీతో పీజీఎంఐఎస్ ఆసుపత్రిలో చేరగా.. కొవిడ్ పరీక్ష చేసుకునేందుకు నిరాకరించారు. ఇద్దరు సాధ్వినులపై అత్యాచారం చేసినందుకు 2017 ఆగస్టులో 20 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. 16 సంవత్సరాల క్రితం ఒక జర్నలిస్టు హత్య కేసులో 2019 జనవరిలో పంచకుల ప్రత్యేక సీబీఐ కోర్టు అతనికి, మరో ముగ్గురికి జీవిత ఖైదు విధించిన విషయం తెలిసిందే. ఇటీవల తాను వ్యవసాయం చేసుకుంటానంటూ పెరోల్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. తాను చేసిన నేరాలు క్షమించరాని పెద్ద నేరాలేమీ కాదని.. జైలులో తన సత్‌ప్రవర్తన చూసి పెరోల్ ఇవ్వాలని వేడుకున్నారు.

మూడో వేవ్ సన్నద్ధత : అధికారులతో ఏపీ సీఎం జగన్ ఏమన్నారంటే.?

అమరావతి, జూన్ 7: కొవిడ్ మూడో వేవ్ వస్తుందన్న ఊహగానాల నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ సన్నద్ధతపై ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇవాళ సమీక్ష నిర్వహించారు. చిన్నారుల కోసం రాష్ట్రంలో 3 కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. విశాఖ, తిరుపతి, విజయవాడ-గుంటూర్‌లో వీటిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక్కో దవాఖానకు రూ. 180 కోట్లతో ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. అన్ని బోధనా ఆస్పత్రుల్లో పీడియాట్రిక్ వార్డులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, కరోనా మూడో వేవ్‌పై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు. పిల్లల్లో లక్షణాలు గుర్తించేందుకు ఆశావర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. చిన్నారులకు పోషకాహార పంపిణీ, టీకాల కార్యక్రమం కొనసాగించాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

డయాగ్నోస్టిక్ సెంటర్‌ను పరిశీలించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, జూన్ 7:మహబూబ్‌నగర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌ను మంత్రి శ్రీనివాస్ గౌడ్ సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన డయాగ్నోస్టిక్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సెంటర్‌లో 57 రకాల వైద్య పరీక్షలను నిర్వహించనున్నారు. కొవిడ్ టెస్టును ఉచితంగా చేయనున్నారు. ఈ ల్యాబ్ ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి అన్నారు. పేద ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

కోఠిలో అగ్నిప్రమాదం.. రెండు షాపులు దగ్ధం

హైదరాబాద్ , జూన్ 7: కోఠి మెడికల్ కాలేజీ సమీపంలో సోమవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. అక్కడున్న రెండు షాపుల్లో అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. దీంతో బట్టలు, చెప్పుల దుకాణం పూర్తిగా దగ్ధమయ్యాయి.

ఉదయం 6 గంటల సమయంలో చెప్పుల దుకాణం నుంచి దట్టమైన పొగలు రావడంతో పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. అక్కడ అంటుకున్న మంటలు పక్కనే ఉన్న బట్టల దుకాణానికి వ్యాపించాయి. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న సుల్తాన్ బజార్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కమాలా హ్యారిస్ ప్రయాణిస్తున్న విమానం అత్యవసర ల్యాండింగ్

వాషింగ్టన్, జూన్ 7:: అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ ప్రయాణిస్తున్న విమానం అత్యవసరంగా ల్యాండైంది. విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా తన తొలి అంతర్జాతీయ పర్యటనలో భాగంగా గ్వాటెమాలాకు వెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది.

టాకాఫ్ అయిన కాసేపటికే సమస్య రావడంతో అది తిరిగి వాషింగ్టన్‌లో జాయింట్ బేస్ ఆండ్రూస్‌కు వచ్చింది. విమానం నుంచి దిగగానే.. తాను బాగానే ఉన్నట్లు కమలా రిపోర్టర్లకు చెప్పారు.

ఆ వెంటనే ఆమె మరో విమానంలో గ్వాటెమాలాకు వెళ్లారు.కమలా హ్యారిస్ ప్రయాణిస్తున్న విమానంలో ల్యాండింగ్ గేర్ సమస్య తలెత్తినట్లు సిబ్బంది చెప్పారు. అత్యవసరంగా వచ్చిన ముప్పేమీ లేకపోయినా.. ముందు జాగ్రత్తగా తాము విమానాన్ని ల్యాండ్ చేసినట్లు తెలిపారు. ఎయిర్ ఫోర్స్ టూగా పిలిచే ఈ విమానంలో ఏదో శబ్దం వచ్చినట్లు అందులో ప్రయాణిస్తున్న ఓ జర్నలిస్ట్ చెప్పాడు.

చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం



తెలి॥ అనన్యాయ సహోదరుడూ
సనరుడు విసరుచున్నబూడ నారత్నోదయుండై
జన సేవ లోత ఉంచెను
ఘనుడు "జనార్దన కురువృద్ధ" కమ్యూనిస్టై !!
-రాధశ్రీ

(జూన్ 8 కమ్యూనిస్టు నేత జనార్దనకురువృద్ధ జయంతి..)

సెల్: 9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

పెరిగిన బంగారం ధరలు?ఏటుదే గోల్డ్ ప్రైజ్

న్యూఢిల్లీ, జూన్ 7:బంగారం ధరలు గత కొన్నిరోజులుగా తగ్గుతూ పెరుగుతూ వస్తున్న సంగతి తెల్సిందే. అయితే ఇండియా లో బంగారానికి మంచి డిమాండ్ ఉంది. ఎంత డిమాండ్ అంటే బంగారానికి ఉన్న డిమాండ్ మరేదేనికి కూడా లేదు. అయితే తాజాగా మరోసారి బంగారం ధరలు పెరిగాయి.

హైదరాబాద్ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు చూసుకుంటే?. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 10 పెరిగి రూ. 45,910 కి చేరింది. 24 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.10 పెరిగి రూ.50,080 కి చేరింది. వెండి ధరలు మాత్రం స్థిరంగా ఉన్నాయి. కిలో వెండి ధర రూ.76,300 వరకూ ఉంది.

బీజేపీలో చేరికపై రాజగోపాల్ రెడ్డి క్లారిటీ

హైదరాబాద్ , జూన్ 7:తాను బీజేపీలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలను మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఖండించారు. మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఈ నెల 13న బీజేపీలో చేరనున్న నేపథ్యంలో రాజగోపాల్ రెడ్డి కూడా కాషాయ తీర్థం పుచ్చుకుంటారని ప్రచారం జరిగింది. దీంతో ఆయన స్పందించారు. కొందరు పనిగట్టుకుని తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను ఏ బీజేపీ నేతను కలవలేదని, అలాంటి లీకులు ఎందుకు ఇస్తున్నారో తెలియదని స్పష్టం చేశారు. రాజకీయంగా సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటానని గతంలోనే చెప్పాన్న రాజగోపాల్ రెడ్డి?ఇప్పుడు రాజకీయాలు చేసే సమయం కాదన్నారు. కరోనా తో జనం ఇబ్బంది పడుతుంటే? రాజకీయాలేంటి ? అని ఆయన ప్రశ్నించారు.

ఈటలకు అపాయింట్ మెంట్ ఇవ్వని స్పీకర్

న్యూఢిల్లీ, జూన్ 7:మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అపాయింట్‌మెంట్ దొరకడం లేదు. టీఆర్ఎస్ పార్టీ, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈటల రాజేందర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఆయన తన రాజీనామా లేఖను స్పీకర్‌కు అందించాల్సి ఉంది. అయితే ఈటలకు స్పీకర్ పోచారం అపాయింట్ మెంట్ ఇంకా లభించలేదు. నేరుగా స్పీకర్‌ను కలిసి తన రాజీనామా ఇవ్వాలని ఈటల భావిస్తున్నారు. అయితే కరోనా కారణంగా ఈటలకు కలిసేందుకు స్పీకర్ అవకాశం ఇవ్వన్నట్లు సమాచారం.

కరోనా తగ్గితే సమాచారం ఇస్తామని ఈటలకు స్పీకర్ కార్యాలయం సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. అపాయింట్‌మెంట్ ఇవ్వని పక్షంలో ఫ్యాక్స్ ద్వారా రాజీనామా పంపే యోచనలో ఈటల ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వాల్సిందిగా స్పీకర్‌ను ఈటల ఫోన్‌లో కోరినట్లు తెలుస్తోంది. అయితే, కరోనా పరిస్థితుల దృష్ట్యా తాను బయటకు రావడం లేదని, రాజీనామా లేఖను తన కార్యాలయంలో అందజేయాలని స్పీకర్ సూచించినట్లు సమాచారం.

మానవత్వాన్ని చాటుకున్న వినోద్ కుమార్

కరీంనగర్, జూన్ 7:రోడ్డుపై పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని గమనించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ వెంటనే తన వాహనం నుంచి దిగి జగిత్యాల ఆస్పత్రికి తరలించి తను ఉదారతను చాటుకున్నారు. మెట్ పల్లి, కథలాపూర్, మేడిపల్లిలలో ఆదివారం పలు కార్యక్రమాలలో పాల్గొని కరీంనగర్ వెళ్తుండగా వినోద్ కుమార్‌కు ఈ సంఘటన ఎదురైంది.

జగిత్యాల నుంచి కరీంనగర్ వెళ్తున్న దారిలో మల్యాల్ ఎక్స్ రోడ్డులో గాయాలతో పడిపోయి ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని చూసి వెంటనే బోయినపల్లి వినోద్ కుమార్ వాహనాన్ని ఆపి ప్రత్యేక వాహనంలో జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. పోలీసులను అప్రమత్తం చేశారు. ఉదారతను చూపిన వినోద్ కుమార్ సేవల పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

రాష్ట్రాలకు ఆక్సిజన్ బట్వాడాలో రైల్వేల పాత్ర కీలకం!

న్యూఢిల్లీ, జూన్ 7:దేశవ్యాప్తంగా ఆక్సిజన్ కొరతను అధిగమించేందుకు, కొత్త పరిష్కారాలు కనుగొనేందుకు భారతీయ రైల్వేలు ఎంతో కృషి చేస్తున్నాయి. దేశంలోని పలు రాష్ట్రాలకు ద్రవీకృత మెడికల్ ఆక్సిజన్ ను అందించడంలో రైల్వేలు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తూ వస్తున్నాయి.

ఇప్పటికే ఆక్సిజన్ ఎక్స్.ప్రెస్.లు 26,000 మెట్రిక్ టన్నులకు పైగా ద్రవీకృత మెడికల్ ఆక్సిజన్ ను అందించి దేశానికి సేవలందించాయి.

ఇప్పటివరకూ భారతీయ రైల్వేలు 1,534 ట్యాంకర్ల ద్వారా 26281 మెట్రిక్ టన్నుల ద్రవీకృత మెడికల్ ఆక్సిజన్.ను వివిధ రాష్ట్రాలకు బట్వాడా చేశాయి. ఇప్పటికే 376 ఆక్సిజన్ ఎక్స్.ప్రెస్ రైళ్లు తమ ప్రయాణాన్ని పూర్తిచేశాయి. ఆక్సిజన్ కొరతను ఎదుర్కొనే రాష్ట్రాలకు ఎంతో ఉపశమనం కలిగించాయి. ఈ సమాచారం తెలిసే సమయానికి మొత్తం 26 ట్యాంకర్లతో కూడిన 6 ఆక్సిజన్ ఎక్స్.ప్రెస్ రైళ్లు 483 మెట్రిక్ టన్నుల ద్రవీకృత మెడికల్ ఆక్సిజన్ ను రవాణా చేస్తూ ఉన్నాయి.

దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు 3,000 మెట్రిక్ టన్నుల చొప్పు ద్రవీకృత ప్రాణ వాయువును ఆక్సిజన్ ఎక్స్ ప్రెస్ రైళ్ల ద్వారా అందుకున్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్ కు ఈ రైళ్లు 2,800 మెట్రిక్ టన్నులకు పైగా ప్రాణవాయువును అందించాయి.

ఆక్సిజన్ ను బట్వాడా చేసే ప్రక్రియను ఆక్సిజన్ ఎక్స్ ప్రెస్ రైళ్లు 43రోజుల కింద ప్రారంభించాయి. గత ఏప్రిల్ నెల 24వ తేదీన మహారాష్ట్రకు 126 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ ను అందించాయి.

అవసరమైన రాష్ట్రాలకు సాధ్యమైనంత తక్కువ వ్యవధిలో సాధ్యమైనంత ఎక్కువ పరిమాణంలో ద్రవీకృత మెడికల్ ఆక్సిజన్ ను అందించేందుకు భారత రైల్వే నడుం బిగించాయి. ఆక్రిజన్ ఎక్స్ ప్రెస్ రైళ్ల ద్వారా తమకు ఆక్సిజన్ అందడంతో 15 రాష్ట్రాలు ఉపశమనం పొందాయి. ఉత్తరాఖండ్, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, హర్యానా, తెలంగాణ, పంజాబ్, కేరళ, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, అస్సాం రాష్ట్రాలకు ఈ మేరకు ఉపశమనం లభించింది.

ఈ సమాచారం వెలువడే సమయానికి, 614 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ మహారాష్ట్రకు అందింది. ఉత్తరప్రదేశ్ కు దాదాపు 3,797 మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్ కు 656 మెట్రిక్ టన్నులు, ఢిల్లీకి 5,790 మెట్రిక్ టన్నులు, హర్యానాకు 2,212 మెట్రిక్ టన్నులు, రాజస్థాన్ కు 98 మెట్రిక్ టన్నులు, కర్ణాటకకు 3,097 మెట్రిక్ టన్నులు, ఉత్తరాఖండ్ కు 320 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 3,237 మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్ కు 2,804 మెట్రిక్ టన్నులు, పంజాబ్ కు 225 మెట్రిక్ టన్నులు, కేరళకు 513 మెట్రిక్ టన్నులు, తెలంగాణకు 2,474 మెట్రిక్ టన్నులు, 38మెట్రిక్ టన్నులు జార్ఖండ్ రాష్ట్రానికి, 400 మెట్రిక్ టన్నులు అస్సాం రాష్ట్రానికి బట్వాడా అయింది.

ఇప్పటివరకూ దేశ వ్యాప్తంగా 15 రాష్ట్రాల్లోని దాదాపు 39 నగరాలకు/పట్టణాలకు ఆక్సిజన్ ఎక్స్.ప్రెస్ రైళ్లు ద్రవీకృత మెడికల్ ఆక్సిజన్ ను అందించాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో, వారణాసి, కాన్పూర్, బరేలీ, గోరఖ్.పూర్, ఆగ్రా ప్రాంతాలకు, మహారాష్ట్రలోని ముంబై, షోలాపూర్ నగరాలకు, తెలంగాణలోని హైదరాబాద్ నగరానికి, హర్యానాలోని ఫరీదాబాద్, గురుగ్రామ్ ప్రాంతాలకు, ఢిల్లీ పరిధిలోని తుగ్లఖాబాద్, ఢిల్లీ కంటోన్మెంట్, ఒఖ్లా ప్రాంతాలకు, రాజస్థాన్ లోని కోటా, కనక్ పారా ప్రాంతాలకు, కర్ణాటకలోని బెంగళూరు నగరానికి, ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ కు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు, గుంటూరు, తాడిపత్రి, విశాఖపట్నం ప్రాంతాలకు, కేరళలోని ఎర్నాకులానికి, తమిళనాడులోని తిరువళ్లూరు, చెన్నై, ట్యుటికోరిన్, కోయంబత్తూరు, మదురై నగరాలకు, పంజాబ్ లోని భటిండా, ఫిల్లౌర్ ప్రాంతాలకు, అస్సాంలోని కామరూప్ ప్రాంతానికి, జార్ఖండ్ లోని రాంచీకి ఆక్సిజన్ ఎక్స్ ప్రెస్ రైళ్లు ద్రవీకృత మెడికల్ ఆక్సిజన్ ను అందించాయి.

ఆక్సిజన్ సరఫరాకోసం భారతీయ రైల్వేలు విభిన్న మార్గాలను రూపొందించుకున్నాయి. రాష్ట్రాల్లో ఎక్కడ ఆక్సిజన్.కు అవసరం ఏర్పడినా అందించేందుకు వీలుగా ఈ ఏర్పాటు చేసుకున్నాయి. ఆక్సిజన్ ను తీసుకురావడానికి అవసరమైన ట్యాంకర్లను ఆయా రాష్ట్రాలు రైల్వేలకు అందించాయి.

దేశం పశ్చిమ ప్రాంతంలోని హపా, బరోడా, ముంద్రానుంచి.. తూర్పు ప్రాంతంలోని రూర్కెలా, దుర్గాపూర్, టాటానగర్, అంగుల్ నుంచి,.., ఆక్సిజన్ ను సేకరించి, ఉత్తరాఖండ్, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, హర్యానా, తెలంగాణ, పంజాబ్, కేరళ, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, అస్సాం వంటి రాష్ట్రాలకు కూడా సంక్లిష్ట మార్గాల ద్వారా సైతం రైల్వేలు ఆక్సిజన్ ను అందించాయి.

ఆక్సిజన్ ను సాధ్యమైనంత త్వరగా అందించేందుకు వీలుగా, ఆక్సిజన్ ఎక్స్ ప్రెస్ రైళ్ల నిర్వహణకు సంబంధించి భారతీయ రైల్వే శాఖ కొత్త ప్రమాణాలను, కొన్ని నిర్దిష్టాంశాలను ఏర్పాటు చేస్తూ వస్తోంది. సుదూర ప్రాంతాలకు ఆక్సిజన్ ను మోసుకువచ్చే ఈ రైళ్ల సగటు వేగాన్ని చాలా సందర్భాల్లో 55కిలోమీటర్లుగా నిర్దేశించింది. ఆక్సిజన్ నిర్దేశించిన గడువులోగానే గమ్య స్థానం చేరేలా చూసేందుకు వివిధ రైల్వే జోన్లలోని నిర్వహణా సిబ్బంది నిర్విరామంగా పనిచేసేలా చర్యలు తీసుకుంది. రైలు మార్గాల్లోని వివిధ సెక్షన్ల వద్ద సిబ్బంది విధుల మార్పిడికోసం సాంకేతికపరంగా అవసరమైన వ్యవధిని ఒక నిమిషానికి తగ్గించారు.

ఆక్సిజన్ ఎక్స్ ప్రెస్ రైళ్లు ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు సాగేలా చూసేందుకు రైలు మార్గాలను సంసిద్ధం చేశారు. ఇంకోసం తగిన అప్రమత్తతను పాటించారు. పైగా ఇతర సరకుల రవాణా వేగం తగ్గకుండా ఈ చర్యలన్నీ తీసుకున్నారు. ఆక్సిజన్ ను సరఫరా చేయడం చాలా క్రియాశీలకమైన ప్రక్రియ. ఆక్సిజన్ సరఫరాలో భాగంగా మరిన్ని ఆక్సిజన్ ఎక్స్ ప్రెస్ రైళ్లు ఈ రాత్రి పొద్దుపోయిన తర్వాత కూడా తమ ప్రయాణాన్ని ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి.

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పనితీరు గ్రేడింగ్ ఇండెక్స్ (పిజిఐ) 2019-20 విడుదలకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 7:కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ రమేష్ పోఖ్రియాల్ 'నిశాంక్' 2019-20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు పనితీరు గ్రేడింగ్ ఇండెక్స్ (పిజిఐ) 2019-20 విడుదలకు ఆమోదం తెలిపారు. పాఠశాల విద్యారంగంలో పరివర్తనను తెచ్చేందుకు ప్రభుత్వం 70 పారామితులతో పనితీరు గ్రేడింగ్ సూచికను ప్రవేశపెట్టింది.

రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల కోసం 2017-18 సంవత్సరం ఆధారంగా పిజిఐ మొదటిసారి 2019-18లో ప్రచురించారు. పిజిఐ: 2019-20 సంవత్సరానికి రాష్ట్రాలు / యుటిలు ఈ సిరీస్‌లో మూడవ ప్రచురణ. పిజిఐ కసరత్తు రాష్ట్రాలు, యుటిలను బహుముఖ జోక్యాలను చేపట్టే దిశగా ప్రేరేపిస్తుంది, అది సరైన విద్య ఫలితాలను అందిస్తుంది. పిజిఐ రాష్ట్రాలు/యుటి లకు అంతరాలను గుర్తించడానికి సహాయపడుతుంది. తదనుగుణంగా పాఠశాల విద్యా విధానం ప్రతి స్థాయిలో పటిష్టంగా ఉండేలా జోక్యం చేసుకోవడానికి ప్రాంతాలకు ప్రాధాన్యత ఇస్తుంది.

పంజాబ్, చండీగఢ్, తమిళనాడు, అండమాన్, నికోబార్ దీవులు, కేరళ 2019-20 సంవత్సరానికి అత్యధిక గ్రేడ్ (గ్రేడ్ ఎ ++) ను సాధించాయి.

అంతకుముందు సంవత్సరాలతో పోల్చితే చాలా రాష్ట్రాలు / యుటిలు పిజిఐ 2019-20లో తమ గ్రేడ్‌ను మెరుగుపర్చాయి. అండమాన్- నికోబార్ దీవులు, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, పుదుచ్చేరి, పంజాబ్, తమిళనాడు మొత్తం పిజిఐ స్కోర్ 10% పెరిగింది. అంటే 100 అంతకన్నా ఎక్కువ పాయింట్లు సాధించాయి.

అండమాన్-నికోబార్ దీవులు, లక్షద్వీప్ మరియు పంజాబ్ 10% (8 పాయింట్లు) లేదా అంతకంటే ఎక్కువ మెరుగుదల చూపించాయి.

పదమూడు రాష్ట్రాలు మరియు యుటిలు పిజిఐ పరిధి వరకు చుస్తే 10% (15 పాయింట్లు) లేదా అంతకంటే ఎక్కువ మెరుగుదల చూపించాయి. అండమాన్-నికోబార్ దీవులు మరియు ఒడిశా 20% లేదా అంతకంటే ఎక్కువ అభివృద్ధిని చూపించాయి.

పిజిఐ పరిధిలో ఈక్విటీలో అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, ఒడిశా 10% కంటే ఎక్కువ మెరుగుదల చూపించాయి

పాలన ప్రక్రియలో పంతొమ్మిది రాష్ట్రాలు, యుటిలు 10% (36 పాయింట్లు) లేదా అంతకంటే ఎక్కువ మెరుగుదల చూపించాయి: అండమాన్ ఉ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, పంజాబ్, రాజస్థాన్ మరియు పశ్చిమ బెంగాల్ కనీసం 20% (72 పాయింట్లు లేదా అంతకంటే ఎక్కువ) మెరుగుదల చూపించాయి.

తెలంగాణలో పీవీ పేరుతో కొత్త జిల్లా ?



హైదరాబాద్ , జూన్ 7:తెలంగాణలో త్వరలోనే మరో కొత్త జిల్లా ఏర్పడనున్నట్లు ప్రచారం జరుగుతోంది. హుజురాబాద్ ఎమ్మెల్యే పదవికి ఈటెల రాజేందర్ రాజీనామా చేయనుండటంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యం కానుంది. ఈ నేపథ్యంలో అక్కడ గెలిచేందుకు టీఆర్ఎస్ పార్టీ పీవీ శతజయంతి ముగింపు ఉత్సవాలను ఈటెలపై ప్రధాన అస్త్రంగా ఉపయోగించుకోనున్నట్లు తెలుస్తోంది. హుజూరాబాద్ కేంద్రంగా మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు పేరిట కొత్త జిల్లాను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను తాజాగా టీఆర్ఎస్ నేతలు తెరపైకి తేవడం ఇందుకు బలాన్నిస్తోంది. పీవీ పేరుతో హుజురాబాద్‌లో ఈటెల గుర్తులను శాశ్వతంగా చెరిపేసే ప్రయత్నం జరుగుతున్నట్టుగా తెలుస్తోంది.

ఉప ఎన్నికను దృష్టిలో పెట్టుకుని స్థానిక నేతలు హుజురాబాద్‌ను జిల్లాగా ప్రకటించాలన్న వాదనను గట్టిగా వినిపిస్తున్నారు. ఈటెలను ఓడించేందుకు ఏ ఒక్క అవకాశాన్ని టీఆర్ఎస్ వదులుకోవద్దని భావిస్తుండటంతో ఆ పార్టీ నేతలు ఈ ప్రతిపాదనను ముందుకు తెస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం పీవీ శతజయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తుండటం, ఆయన కూతురికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి ఉండటంతో.. పీవీ పేరుతో జిల్లాను కూడా ఏర్పాటు చేస్తే.. ఆయన్ను గొప్పగా గౌరవించుకున్నట్టు అవుతుందన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు. పైగా ఈనెల 28న పీవీ శతజయంతి ఉన్నందున ఇదే సరైన సమయమని పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తున్నారు.

ప్రస్తుతం కరీంనగర్ జిల్లాలో భాగంగా ఉన్న హుజూరాబాద్, శంకరపట్నం, వీణవంక, జమ్మికుంట, ఇల్లందకుంట, సైదాపూర్, చిగురుమామిడి మండలాలు.. వరంగల్ అర్బన్ జిల్లాలో ఉన్న భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాలు.. సిద్దిపేట జిల్లాలో ఉన్న హుస్నాబాద్, హుస్నాబాద్ రూరల్, కోహెడ, బెజ్జంకి మండలాలో కలిపి పీవీ పేరుతో ఏర్పాటు చేసే జిల్లాలో చేర్చాలన్న ప్రతిపాదన చేస్తున్నారు. పీవీ స్వగ్రామం వంగర కూడా ఈ ప్రాంతానికే చెందినదే కావడంతో.. ఎటువంటి అభ్యంతరాలు రాబోవని చెబుతున్నారు. జిల్లాల పునర్విభజన జరిగిన సమయంలోనే పీవీ జిల్లాను ఏర్పాటు చేయాలన్న డిమాండ్లు వినిపించాయి. అయితే కరీంనగర్, వరంగల్ నగరాలు దగ్గరలోనే ఉండటంతో? హుజురాబాద్ కేంద్రంగా కొత్తగా జిల్లా అవసరం లేదని ప్రభుత్వం భావించింది.

కానీ ఇప్పుడు ఉప ఎన్నిక వస్తుండటంతో హుజురాబాద్‌ను జిల్లాగా చేస్తే.. కచ్చితంగా ప్రజలు టీఆర్ఎస్ వైపు నిలబడతారని కేసీఆర్ కూడా భావిస్తున్నట్టుగా తెలుస్తోంది.

మల్బరీ సాగు.. తక్కువ పెట్టుబడి, అధిక లాభాలు: మంత్రి హరీశ్

సిద్దిపేట, జూన్ 7:వ్యవసాయ రంగంలో రైతులు నూతన పద్ధతులను అవలంభించాలని, దీనివల్ల తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించొచ్చని మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వం, హార్టికల్చర్ అధికారుల ప్రోత్సాహంతో జిల్లాలో మల్బరీ తోటల సాగు మూడు పూలు, ఆరు కాయలుగా సాగుతుందని మంత్రి చెప్పారు. జిల్లాలోని చిన్నకోడూరు మండలం చందలాపూర్‌లో రైతులు ఉమాపతి, ప్రభాకర్‌ల వ్యవసాయ క్షేత్రాల్లో మల్బరీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. చందలాపూర్‌లో మల్బరీ తోటల సాగును విరివిగా చేపట్టాలని సూచించారు.

హార్టికల్చర్ అధికారుల సూచనలు పాటిస్తూ మల్బరీ పంట సాగు చేస్తే తక్కువ శ్రమ, పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించొచ్చని చెప్పారు. మల్బరీ తోట సాగు చేస్తున్న రైతులు కూడా ఇదే చెప్తున్నారని మంత్రి అన్నారు.

అనంతరం జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మల్బరీ సాగు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఏంపీటీసీలు, గ్రామ, మండలాల ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు.

నిజామాబాద్ జిల్లాలో కరోనా కలకలం

హైదరాబాద్ , జూన్ 7:: నిజామాబాద్ జిల్లాలో కరోనా కలకలం సృష్టించింది. నందిపేట మండలం కంఠం, ఐలాపూర్ గ్రామాల్లో ఒకే రోజు భారీగా కరోనా కేసులు బయటపడ్డాయి. కంఠం గ్రామంలో 45 మందికి కరోనా నిర్ధారణ అయ్యింది. అలాగే ఒకే కుటుంబంలో ఏడుగురికి పాజిటివ్‌గా తేలింది. అలాగే గ్రామ శివారులోని ఐలాపూర్‌లో 12 మంది కరోనాకు పాజిటివ్‌గా పరీక్షలు చేశారు. అయితే, కందూర్‌లో జరిగిన శుభకార్యానికి హాజరైన మహారాష్ట్ర వాసుల ద్వారా వైరస్ సోకి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి, పరీక్షలు చేస్తుండడంతో కేసులు వెలుగు చూశాయి. దీంతో వైద్య అధికారులు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు

ఇండియాలో భారీగా తగ్గిన కరోనా కేసులు

న్యూఢిల్లీ, జూన్ 7:దేశంలో భారీ స్థాయిలో కరోనా కేసులు తగ్గుముఖం పట్టాయి. తాజాగా గడచిన 24 గంటల్లో1,00,636 కొత్త కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. తాజా గణాంకాల ప్రకారం మొత్తం కరోనా కేసుల సంఖ్య 2,89,09,975 కి చేరింది. ఇందులో 2,71,59,180 మంది కరోనా మహమ్మారి నుంచి కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. అలాగే ప్రస్తుతం 14,01,609 కేసులు యాక్టీవ్‌గా ఉన్నాయి.

మరోవైపు గడిచిన 24 గంటల్లో ఇండియాలో కరోనాతో 2427 మంది మృతిచెందారు. దీంతో మొత్తం ఇప్పటి వరకు కరోనాతో మృతి చెందిన వారి సంఖ్య 3,49,186 కి చేరింది. ఇక ఇదిలా ఉంటే, గడిచిన 24 గంటల్లో కరోనా నుంచి 1,74,399 మంది కోలుకొని డిశ్చార్జ్ అయ్యారు.

వ్యాక్సినేషన్ ప్రక్రియలో కేంద్ర వైఫల్యం.. టీకాల సరఫరా పెంచాలి: మంత్రి కేటీఆర్

న్యూఢిల్లీ, జూన్ 7:వ్యాక్సినేషన్ ప్రక్రియలో కేంద్ర వైఫల్యం అయ్యిందని మంత్రి కేటీఆర్ అన్నారు. దేశంలో కొవిడ్ టీకాల కొరతపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో రోజుకు 10 లక్షల మందికి టీకాలు వేసే సామర్థ్యం ఉన్నప్పటికీ, సామర్థ్యానికి తగినట్లుగా రాష్ట్రానికి వ్యాక్సిన్ల సరఫరా లేదని తెలిపారు. "ంబఎఖుఖీ"? పేరుతో ఆదివారం సాయంత్రం ట్విటర్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి.. వివిధ అంశాలపై నెటిజన్లు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వాక్సినేషన్ కార్యక్రమానికి సంబంధించిన పలు అంశాలను ప్రజలకు వివరించారు.

తెలంగాణలో వ్యాక్సినేషన్ పక్రియ ముమ్మరంగా కొనసాగుతున్నదని, ఓల్డ్ ఏజ్ హోమ్ ల్లోనూ వాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభమైందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రోజుకు పది లక్షల మంది ప్రజలకు వ్యాక్సిన్ను వేసే పరిపాలనా పరమైన వ్యవస్థ అందుబాటులో ఉన్నదని అయితే దురదృష్టవశాత్తు ఆ మేరకు అవసరమైన వ్యాక్సిన్ సరఫరా లేదన్నారు. సాధ్యమైనంత త్వరగా అన్ని వయసుల వారికి వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని చేపట్టాలన్న ఆలోచన తెలంగాణ ప్రభుత్వానికి ఉందని, కానీ వ్యాక్సిన్ అందుబాటులో లేకపోవడం వలన ఈ ప్రక్రియ కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రజలకు అవసరమైన వ్యాక్సిన్లను సమకూర్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని అయితే దురదృష్టవశాత్తు రాష్ట్రం పిలిచిన గ్లోబల్ టెండర్లకు స్పందన రాలేదన్నారు. అంతర్జాతీయ వ్యాక్సిన్ తయారీదారులు దేశంలోని వివిధ రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపే కన్నా కేవలం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపేందుకు, కేంద్రానికే వ్యాక్సిన్ సరఫరా చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు.

వాక్సినేషన్ విషయంలో ఏజ్ గ్రూపుల వారీగా నిర్ణయం తీసుకోవడం కొంత అయోమయానికి దారితీస్తుందని, దీని బదులు తెలంగాణ ప్రభుత్వం అనుసరించిన విధంగా సూపర్ స్ప్రెడర్ లను గుర్తించి వారికి వాక్సినేషన్ వేయడం ద్వారా మరిన్ని సత్ఫలితాలు పొందే అవకాశం ఉందని, ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ మేరకు 30 లక్షల మందిని గుర్తించిందని, వారికి సంబంధించిన వాక్సిన్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ముఖ్యంగా విదేశాల్లో విద్యను అభ్యసించేందుకు వెళ్లే వారి కోసం ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం ద్వారా వారి యొక్క విలువైన విద్యా సమయం సేవ్ అవుతుందన్నారు. ప్రజలకు 2 డోసుల వ్యాక్సిన్ అందించే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం తరపున కొనసాగిస్తున్నామని ఇప్పటికే 13న లక్షల మందికి రెండో డోసు పూర్తి అయింది అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో సుమారు 65 లక్షల మందికి వాక్సిన్ అందించామని అన్నారు.

రూ. 300 కోసం.. రూ.1.90 లక్షలు పోగొట్టుకున్న యువతి

హైదరాబాద్ , జూన్ 7: తనకు రావాల్సిన రూ.300 కోసం కొరియర్ సంస్థకు ఓ యువతి ఫిర్యాదు చేసింది. ఇదే అదునుగా భావించిన సదరు సంస్థ ప్రతినిధి యువతి వద్ద నుంచి రెండు దఫాలుగా రూ.1.90లక్షలు కాజేసి ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. దీంతో బంజారాహిల్స్‌కు చెందిన ఉషారాణి శనివారం సైబర్‌క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

వివరాల్లోకి వెళితే.. ఉషారాణి ఆన్‌లైన్‌లో ఒక ఐటెమ్ బుక్ చేసింది. ఐటెంకు సంబంధించిన డబ్బు ఇచ్చాక, కొరియర్ బాయ్ తిరిగి ఇవ్వాల్సిన రూ.300 ఇవ్వకుండా వెళ్లిపోయాడు. ఫోన్ చేసినా స్పందించకపోవడంతో సదరు సంస్థ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేసింది. సంస్థకు చెందిన ఓ వ్యక్తి ఉషారాణికి ఒక అప్లికేషన్‌ను పంపి దానిని ఫిల్ చేసి తమకు ఆన్‌లైన్ ద్వారా పంపితే మీ డబ్బులు మీకు వస్తాయన్నారు. అతడు చెప్పినట్టు చేయగా? రూ.300 రాకపోగా ఆమె అకౌంట్ నుంచి తొలుత రూ.91వేలు కట్ అయ్యాయి. ఎందుకు ఇలా జరిగిందని మరోమారు అతడికి ఫోన్ చేయగా..మీరు తప్పుగా ఎంట్రీ చేశారు మళ్లీ ఫిల్ చేసి పంపండి.. ఇంకో అకౌంట్ నంబర్ ఇవ్వండన్నాడు. మరోసారి కూడా అలాగే పంపంగా, ఆ అకౌంట్ నుంచి కూడా రూ.99వేలు కాజేశాడు.

ఈటల ప్రలోభాలకు లొంగే వారెవరూ లేరు : గందే రాధిక

కరీంనగర్ జూన్ 7(నేటినిజం ప్రతినిధి): హుజురాబాద్ నియోజకవర్గంలో డబ్బులు వెదజల్లి టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను కొనలేరనే విషయాన్ని మాజీమంత్రి ఈటల రాజేందర్ గ్రహించాలని హుజురాబాద్ మునిసిపల్ చైర్ ప

ఆపత్కాలంలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

బడంగ్‌పేట, జూన్ 7:కేవలం రూ.5లకే ప్లేట్ ఇడ్లీ అందించే క్యాంటీన్‌ను మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రారంభించారు. సీఎన్‌సీ అకాడమీ సహకారంతో ఆర్యన్ క్యూర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామోజీ శోభారాణిమల్లికార్జున్ ఆధ్వర్యంలో మీర్‌పేట చౌరస్తాలో ఏర్పాటైన ఈ సెంటర్ ద్వారా ఉదయం ఏడు గంటల నుంచి తొమ్మిది వరకు ప్రతి రోజు 150 పేదలు, పారిశుధ్య కార్మికులకు టిఫిన్ అందివ్వనున్నారు. కొవిడ్ సమయంలో పేదలు, పా రిశుధ్య కార్మికులు పడుతున్న ఇబ్బందులు గుర్తించి ఈ సంస్థ ముందుకొచ్చి తక్కువ ధరకే టిఫిన్ అందివ్వడం అభినందనీయమని మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, టీఆర్ఎస్ మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షురాలు సిద్దాల లావణ్యబీరప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ అర్కల కామేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

థర్డ్ వేవ్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధం: సీఎస్ సోమేశ్ కుమార్

హైదరాబాద్ , జూన్ 7: కరోనా మహమ్మారి కట్టడి కోసం తెలంగాణ రాష్ట్రంలో కొవిడ్ వ్యాక్సినేషన్ జోరుగా కొనసాగుతోంది. తాజాగా బన్సీలాల్‌పేట్‌లో మొబైల్ మెడికల్ వ్యాన్‌ను సీఎస్ సోమేశ్ కుమార్ ప్రారంభించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు వృద్ధులు, దివ్యాంగులకు స్పెషల్ వ్యాక్సినేషన్ డ్రైవ్ చేపట్టినట్లు సీఎస్ తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో 24 మొబైల్ మెడికల్ వ్యాన్ల ద్వారా వ్యాక్సిన్ల పంపిణీ జరుగుతోందన్నారు.

కొవిడ్ థర్డ్ వేవ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. మొబైల్ యూనిట్‌లో డాక్టర్, ఫార్మాసిస్ట్, ఏఎన్ఎం ఉంటారని తెలిపారు. ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చడం, మానవ వనరుల బలోపేతం, సామర్థ్యం పెంపొందించడం, వైరస్ వ్యాప్తి చేసే గ్రూపులకు టీకాలు వేయడం ద్వారా కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టవచ్చని సీఎస్ పేర్కొన్నారు. ఎక్కువ మందిని కలుస్తూ సూపర్ స్ప్రెడర్లుగా మారడానికి అవకాశం ఉన్నవారికి ప్రభుత్వం ముందుగా టీకా వేస్తున్న విషయం తెలిసిందే.

బాల్క సుమన్ తండ్రి కి నివాళులు అర్పించిన టీఆర్ఎస్ నాయకులు

రాజన్న సిరిసిల్ల, జూన్ 7(నేటినిజం ప్రతినిధి): . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్ తండ్రి , మెట్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బాల్క సురేష్ (60) అనారోగ్యముతో ఇటీవల మృతి చెందారు . కాగా సోమవారం ఎం ఎల్ ఏ బాల్క సుమన్ స్వగ్రామం మెట్ పల్లి పరిధి లోని రేగుంట లో స్వర్గీయ సురేష్ చిత్ర పటానికి వేములవాడ టీఆర్ఎస్ నాయకులు నివాళులు అర్పించి , వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు . నివాళులు అర్పించిన వారిలో వేములవాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ,టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్,టీఆర్ఎస్ నాయకులు వెంగల శ్రీకాంత్ గౌడ్ ఉన్నారు

నితిన్ గడ్కరీని కలిసిన నటుడు సంజయ్ దత్

నాగపూర్, జూన్ 7:: కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఆయన భార్య కాంచన్ గడ్కరీని బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ నాగపూర్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సంజయ్‌తో సమావేశాన్ని నితిన్ గడ్కరీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా ఆదివారం పంచుకున్నారు.

సంజయ్ దత్ నటించిన కేజీఎఫ్ చాప్టర్ 2 మూవీ విడుదలకు సిద్ధమౌతుంది. ఈ చిత్రంలో సంజయ్ నెగటివ్ రోల్‌లో కనిపించనున్నాడు. బ్లాక్ బస్టర్ షకేజీఎఫ్ చాప్టర్ 1? కు సీక్వెల్‌గా ఈ మూవీ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇందులో కన్నడ స్టార్ యష్, తమన్నా భాటియా, అనంత్ నాగ్ లతో కలిసి సంజయ్ నటించారు. అదేవిధంగా "పృథ్వీరాజ్", "భుజ్: ది ప్రైడ్ ఆఫ్ ఇండియా" లలో కూడా సంజయ్ కనిపించనున్నాడు. సంజయ్ దత్ గతేడాది క్యాన్సర్ గురయ్యారు. అక్టోబరులో వ్యాధినుంచి కోలుకున్నట్లు ప్రకటించారు.

ఈటల రాజేందర్‌పై గజ్జల కాంతం ఫైర్

హైదరాబాద్ , జూన్ 7:మాజీ మంత్రి ఈటల రాజేందర్‌పై తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గజ్జల కాంతం ఫైర్ అయ్యారు. బీసీని అని చెప్పుకునే ఈటల రాజేందర్ ఇంట్లో ఎవరూ బీసీలు లేరు అని, అందరూ అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులేనని మండిపడ్డారు. ఈటల ప్రమాదకరమైన వ్యక్తి అని పేర్కొన్నారు. కుట్రలు, కుతంత్రాలతో బీసీలను అణిచివేసిన వ్యక్తి అని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమం నుంచి ఇప్పటి వరకు సీఎం కేసీఆర్ ఈటలను గౌరవించి, పలు పదవులు కట్టబెట్టారు అని తెలిపారు. ఉద్యమ సమయంలో ఉద్యమకారులను దూరం పెట్టిన చరిత్ర ఈటల రాజేందర్‌ది. నాడు ఉద్యమకారులను మోసం చేసిన ఈటల రాజేందర్‌కు ఇప్పుడు అదే జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను అణిచివేస్తున్న బీజేపీలోకి ఈటల రాజేందర్ వెళ్లడం దారుణమన్నారు.

గాంధీ భవన్‌లో కాంగ్రెస్ నేతల సత్యాగ్రహ దీక్ష

హైదరాబాద్ , జూన్ 7:తెలంగాణలో పేదలందరికీ ఉచితంగా కరోనా, బ్లాక్ ఫంగస్ వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ గాంధీ భవన్‌లో కాంగ్రెస్ నేతలు సత్యాగ్రహ దీక్షకు దిగారు. ఈ సత్యాగ్రహ దీక్షకు టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ దీక్షలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు వంశీచంద్ రెడ్డి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, యూత్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు వెంకట్, కాంగ్రెస్ నేతలు మర్రి శశిధర్ రెడ్డి, కోదండ రెడ్డి, మల్లు రవి, బొల్లు కిషన్, నగేష్ ముదిరాజ్, ఆదమ్ సంతోష్, ఫిరోజ్ ఖాన్, వినోద్ రెడ్డి, ఉజ్మ షాకిర్ నిరంజన్, సోహైల్, సునీత రావ్, నూతి శ్రీకాంత్ మెట్టు సాయి తదితరులు పాల్గొన్నారు.

కాగా దేశంలోనూ, రాష్ట్రంలో కరోనా, బ్లాక్ ఫంగస్ విజృంభిస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అరికట్టడంలో పూర్తిగా విఫలం అయ్యాయని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. వైద్యం కోసం పేదలు ఆస్తులను అమ్ముకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. పేదలకు ఉచితంగా వైద్యం అందించాలని, ఆరోగ్యశ్రీలో కరోనా, బ్లాక్ ఫంగస్‌ను చేర్చి పేదరోగులకు ఎలాంటి ఖర్చు లేకుండా చికిత్సలు చేయాలన్నారు. రాష్ట్రంలో కరోనా ఒక భయంకర పరిస్థితులను కల్పించిందని? ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారిందని దుయ్యబట్టారు. ప్రభుత్వం వెంటనే కరోనా, బ్లాక్ ఫంగస్‌కు ఉచితంగా వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ శాంతి యుతంగా సత్యాగ్రహం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

హైటెక్స్‌లో అతిపెద్ద వ్యాక్సినేషన్ డ్రైవ్.. భారీ ట్రాఫిక్ జామ్

హైదరాబాద్ , జూన్ 7:హైదరాబాద్ నగరంలో మరో అతిపెద్ద కొవిడ్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ప్రారంభమైంది. హైటెక్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మెగా కొవిడ్ టీకా కార్యక్రమం ఉదయం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం, సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మెడికవర్ ఆస్పత్రి ఈ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాయి. సాయంత్రం 6 గంటల వరకు వ్యాక్సినేషన్ డ్రైవ్ కొనసాగనుంది. ఇందుకు కోసం హైటెక్స్‌లో మొత్తం 3 హాళ్లలో 300 టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఒకేచోట 40 వేల మందికి వ్యాక్సిన్ వేయాలనే లక్ష్యంతో ఈ డ్రైవ్ చేపట్టారు. డ్రైవ్ ప్రారంభించిన తొలిగంటలోనే 5 వేల మందికి వ్యాక్సిన్ వేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వ్యాక్సిన్ కోసం జనాలు భారీగా తరలిరావడంతో ట్రాఫిక్ స్తంభించింది. రద్దీ నియంత్రణకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

ఆందోళన వద్దు అండగా ఉంటా : మంత్రి ఎర్రబెల్లి

జనగామ, జూన్ 7: : రాష్ట్రంలో కరోనా నియంత్రణ కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు చేస్తున్న కృషితో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య క్రమక్రమంగా తగ్గుతున్నదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులతో ఆయన ఆదివారం సాయంత్రం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

కరోనా వల్ల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ఆత్మీయులు, బంధువులు ఇటీవల చనిపోవడం వల్ల హృదయం కలిచివేసిందన్నారు. ఎవరూ అధైర్యపడొద్దని అండగా ఉంటానని భరోసానిచ్చారు.దేశంలో మరెక్కడా లేని విధంగా కరోనా కట్టడి కోసం ఇంటింటికి తిరిగి ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న సర్వే సత్ఫలితాలను ఇస్తున్నదని మంత్రి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో పనిచేసే ఎఎన్ఎం, ఆశా వర్కర్ల వద్ద మెడికల్ కిట్లు అందుబాటులో ఉన్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని రకాల వైద్య సేవల

ను ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆయన అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జనగామ, ములుగు, మహబూబాబాద్ లో నున్న ప్రభుత్వ దవాఖానలో డయాగ్నోస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించినందులకు ఆయన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని మంత్రి తెలిపారు. ఇంకా మిగిలిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తిచేస్తామని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని ఆయన కోరారు.

రైల్వే లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలి : మంత్రి హరీశ్ రావు

మెదక్, జూన్ 7:: అక్కన్నపేట నుంచి మెదక్ వరకు నిర్మిస్తున్న రైల్వే లైన్ పనులను యుద్ధప్రాతిపదికన రాబోయే నాలుగైదు నెలల్లో పూర్తి చేసి రైలు కూత పెట్టేలా చూడాలని మంత్రి హరీశ్ రావు రైల్వే అధికారులకు సూచించారు. రైల్వే లైన్ పనులు చివరి దశలో ఉన్నాయని, ఇంకా ఐదు శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని, ఇందుకు రూ.25 కోట్లు అవసరమని రైల్వే డివిజనల్ ఇంజినీర్ సధర్మ తెలిపారు. వెంటనే నిధులు విడుదల చేస్తామని మంత్రి తెలిపారు. ఆదివారం మెదక్ పట్టణంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని, కోటి 35 లక్షలతో జిల్లా దవాఖానలో ఏర్పాటు చేసిన వైరల్ రీసెర్చ్ అండ్ డయాగ్నస్టిక్ ల్యాబ్‌ను ప్రారంభించారు.

అనంతరం రైల్వే, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో మెదక్ రైల్వే లైన్, సాగునీటి ప్రాజెక్ట్ ల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైల్వే లైన్ నిర్మాణానికి గత మార్చిలో 40 కోట్ల రూపాయల రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రైల్వేకు ఇచ్చామన్నారు. మరో 25 కోట్లను వెంటనే మంజూరు చేస్తామని, పనులను త్వరితగతిన చేపట్టి వేగవంతం చేసి దసరా నాటికి రైల్వే స్టేషన్ ప్రారంభించేలా చూడాలని రైల్వే అధికారులను కోరారు.

అనంతరం ఘనపురం ఆనకట్ట, హల్దీ వాగు ప్రాజెక్ట్ పనులను సమీక్షిస్తూ ఘనపురం ఆనకట్ట ప్రాజెక్ట్ 1. 725 మీటర్ల ఎత్తు పెంచుటలో భాగంగా భూ సేకరణకు గతంలో రూ.5 కోట్లు మంజూరు చేసామన్నారు. భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసేందుకు మరో రూ.8 కోట్లు మంజూరు చేస్తామన్నారు. తద్వారా నీటి నిలువ సామర్థ్యాన్ని పెంచుకొని మరికొన్ని వేల ఎకరాలు సాగులోకి తేవొచ్చని మంత్రి తెలిపారు. కొల్చారం వైపు కూడా మరికొంత భూ సేకరణకు ఎంత డబ్బు కావాలో సమీక్షించి త్వరగా అవార్డు పాస్ చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ హరీశ్‌ను ఆదేశించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఘనపురం ప్రధాన కాలువ లైనింగ్ ప్రక్రియ పూర్తి చేసుకున్నాం. కాళేశ్వరం నీళ్ల ద్వారా చిట్ట చివరి భూములకు కూడా సాగునీరందించేందుకు ఇంకా టేలెండ్ లో ఉన్న ప్రధానమైన కాలువలతో పాటు, డిస్ట్రిబ్యూటరీ నెట్ వర్క్ లైనింగ్ చేయడం కోసం 55 కోట్ల రూపాయల ప్రతిపాదనలు ప్రభుత్వం పంపామని అన్నారు.

హల్దీ ప్రాజెక్టు ఆధునీకరణ కోసం, కాలువలు, సిమెంట్ లైనింగ్ కోసం 25 కోట్ల రూపాయల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, ఘనపురం, హల్దీ ప్రాజెక్ట్ లకు సంబంధించి నిధుల మంజూరుకు కృషి చేస్తామని అన్నారు. హల్దీ ప్రాజెక్టు మీద 6 చెక్ డ్యామ్‌లు, మంజీరా మీద 9 డ్యామ్‌లు నిర్మాణం చేపట్టి ఇంతవరకు 7 చెక్ డ్యామ్‌లు నిర్మించామని, మిగిలిన చెక్ డ్యామ్‌లు కూడా యుద్ధప్రాతిపదికన ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.వర్షాలు కురుస్తున్నందున జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను రెండు, మూడు రోజులల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కరోనా పరీక్షల కోసం జిల్లాలో ర్యాపిడ్ టెస్టులు మాత్రమే చేసేవారన్నారు. జిల్లాలో ఆర్టీసీసీఆర్ ల్యాబ్ ను ఈరోజు ప్రారంభించాం. రేపటి నుంచి ఇది అందుబాటులోకి వస్తుందని దీనిని జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని మంత్రి సూచించారు.దవాఖానలో సదుపాయాలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.రోగుల దగ్గరకు వెళ్లి ఆత్మీయతతో పలకరించండని, అదే వారికి సగం ధైర్యం ఇస్తుందని వారికి సూచించారు. అనంతరం పిల్లి కొట్టాల్ లో నిర్మిస్తున్న ఏసీ హెచ్ దవాఖానకు వెళ్లే రహదారిని పరిశీలించి వెడల్పుగా బీటీ రోడ్డు నిర్మించాలని అధికారులకు సూచించారు.అంతకుముందు ప్రైవేటు ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమాల్లో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, కలెక్టర్ హరీశ్, అదనపు కలెక్టర్ జి.రమేష్, మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఉచిత కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ: మంత్రి నిరంజన్‌రెడ్డి

కొల్లాపూర్, జూన్ 7:: దేశంలోనే వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం కల్వకోలులో రూ.1.20కోట్లు, కొల్లాపూర్ మండలం కుడికిళ్లలో రూ.1.50కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఆదివారం నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, స్థానిక ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ పద్మావతి, కలెక్టర్ శర్మన్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కుడికిళ్లలో మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడారు.

పెద్ద గ్రామాలైన కల్వకోలు, కుడికిళ్లలో విద్యుత్ ఉపకేంద్రాలను ప్రారంభించడం వల్ల కరెంట్ సమస్యలు తీరుతాయన్నారు. తెలంగాణలో కరెంట్ సమస్య లేకుండా చేశామన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు. సమైక్యాంధ్రప్రదేశ్ నుంచి విడిపోయాక తెలంగాణలోనే మిగులు కరెంట్‌లో దేశంలోనే మనం ఉన్నామని మంత్రి వెల్లడించారు. తాగునీటి సరఫరాలో, విద్యుత్ వినియోగంలో దేశంలోనే తెలంగాణ టాప్‌లో నిలిచిందని మంత్రి చెప్పారు. ఎలాంటి విపత్కర పరిస్థితుల్లోనైనా తెలంగాణలో కష్టాలంటూ ఉండవని, భవిష్యత్‌లో రావని మంత్రి నిరంజన్‌రెడ్డి వెల్లడించారు.

అక్రమాస్తుల రక్షణకే బీజేపీలోకి ఈటల..

కరీంనగర్, జూన్ 7:హుజూరాబాద్‌లో ప్రజాప్రతినిధులను, నాయకులను మాజీ మంత్రి ఈటల రాజేందర్ డబ్బుతో కొనే ప్రయత్నాలు మానుకోవాలని హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ అన్నారు. ఈటల తన సన్నిహితులను తమవద్దకు పంపి ప్రలోభాలకు గురిచేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హుజూరాబాద్‌లో వైస్‌చైర్‌పర్సన్ నిర్మల, ఎంపీపీ రాణి, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌తో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. తనకు రెండు వందల ఎకరాల భూమి ఉందని ఈటల గతంలో ప్రకటించారని చెప్పారు. ఎకరం అమ్మితే రూ.వంద కోట్లు వస్తాయని, ఆ డబ్బుతో ఎన్నికల్లో గెలుస్తానని ప్రకటించారని.. ఆయనది అహకారం కాదా అని ప్రశ్నించారు. తామంతా సీఎం కేసీఆర్ వెంటే ఉంటామని, టీఆర్ఎస్ పార్టీ కోసమే పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈటల లాగా స్వార్థ ప్రయోజనాల కోసం, అవసరాలకు అనుగుణంగా పార్టీలు మార్చే సంస్కృతి తమకు లేదని చెప్పారు.

ఈటల తన అక్రమాస్తులను కాపాడుకోవడానికే బీజేపీలో చేరుతున్నారని హుజూరాబాద్ ఎంపీపీ రాణి అన్నారు. తమ వద్దకు ఎవరైనా వచ్చి బేరసారాలు చేయాలని చూస్తే తగిన విధంగా బుద్ధిచెబుతామని హెచ్చరించారు.

వరదకాలువతో సస్యశ్యామలం

కరీంనగర్, జూన్ 7:వరదకాలువతో మేడిపల్లి, కథలాపూర్ మండలాలు సస్యశ్యామలమవుతాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ రెండు మండలాల్లోని గ్రామాల ద్వారా వరదకాలువ వెళ్తున్నదని, వరదకాలువకు ఎగువన ఉన్న గ్రామాల్లోని చెరువులను లిఫ్టు ద్వారా నింపడంతో రెండు పంటలు సమృద్ధిగా పండుతాయని చెప్పారు. ఈ మేరకు ఆదివారం జగిత్యాల జిల్లా మేడిపల్లి, కథలాపూర్, మెట్‌పల్లి మండలాల్లో పర్యటించిన ఆయన, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల మాట్లాడారు.

మేడిపల్లి, కథలాపూర్ మండలాల్లోని గ్రామాల ద్వారా వరదకాలువ వెళుతున్నదని, వరదకాలువకు ఎగువన ఉన్న గ్రామాల్లోని చెరువులను లిఫ్టు ద్వారా నింపడంతో మేడిపల్లి, కథలాపూర్ మండలాలు సస్యశ్యామలమవుతాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ పేర్కొన్నారు. మేడిపల్లి మండలంలోని కాచారం గ్రామంలో వినోద్‌కుమార్ విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించడంతోపాటు రాష్ట్రం అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడంతోపాటు రైతుబంధు, రైతుబీమా పథకాలను ప్రవేశపెట్టి రైతు కుటుంబానికి భరోసా ఇచ్చారని స్పష్టం చేశారు. అనంతరం వినోద్‌కుమార్‌ను శాలువాతో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంకం విజయసాగర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, సర్పంచులు కాచర్ల సురేశ్, ద్యావనపెల్లి అభిలాష్, ఈర్నాల సంపత్‌కుమార్, చిట్యాల సురేశ్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంకం విజయ సాగర్, నాయకులు నాంచారి రాజేందర్, వెల్మ నవీన్‌రెడ్డి, సుధవేని గంగాధర్, కాటిపెల్లి శ్రీపాల్‌రెడ్డి, కొప్పెర లింగారెడ్డి, కొండ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల పక్షపాతిగా పని చేస్తున్నాం..

-సింగిల్ విండో చైర్మన్

రేగులపాటి కృష్ణదేవరాయలు

రాజన్న సిరిసిల్ల, జూన్ 7(నేటినిజం ప్రతినిధి): రైతుల పక్షపాతిగా పనిచేస్తూ రైతు సమస్యలను పరిష్కరిస్తూ న్నామని వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరాయలు అన్నారు సోమవారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం సింగిల్ విండో పరిధిలో గత కొన్ని రోజులుగా వరి ధాన్యం కొనుగోలు సవ్యంగా పారదర్శకంగా అన్ని గ్రామాలకు సమానంగా ప్రాధాన్యతనిస్తూ కొనుగోళ్లు చేపట్టడం జరిగిందన్నారు, ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరిగిందన్నారు, ,అదేవిధంగా ఎప్పటికప్పుడు రైతుల యొక్క సమస్యలపై ఎప్పటికప్పుడు శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు అలాగే జిల్లా అధికారులకు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ అరుణ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు, ఏ ఒక్కరోజు కూడా గన్ని సంచులు లేవని వరి ధాన్యం కొనుగోళు ఆప లేదన్నారు,అలాగే లారీలు పంపడంలో కూడా ప్రతి గ్రామానికి సమానంగా చూస్తూ కూడా వివక్ష చూపకుండా లారీలను పంపడం జరిగిందన్నారు, గోదావరి జలాలు వచ్చి పుష్కలంగా పంటలు పండి రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు

భూమాతకు రక్షణ కవచాలు మహాసాగరాలు

(08 జూన్ 'ప్రపంచ మహాసముద్రాల దినం' సందర్భంగా)

నీరు లేనిదే జీవం లేదు. నీలి సముద్రం లేనిదే హరిత ధరణి లేదు. భూగ్రహ ఉపరితలం 71 శాతం మహా సముద్రాల లవణ జలాలతో నిండి ఉంది. మహాసముద్ర జలాలు అపారమైన వృక్ష, జంతు మరియు ఇతర సూక్ష్మజీవులకు నెలవుగా ఉంటున్నాయి. భూగ్రహంపై ఉష్ణోగ్రత నియంత్రణ మరియు వాతావరణంలో దాదాపు 70 శాతం ఆక్సీజన్‌ను అందుబాటులో ఉంచడంలో సముద్రాలు ప్రధాన భూమికను నిర్వహిస్తాయి. ప్రపంచ అడవుల వల్ల 28 శాతం మాత్రమే ఆక్సీజన్ లభిస్తున్నది. సముద్ర జలాల్లో ఉన్న సీవీడ్స్, ఫైటోప్లాంక్టన్ మరియు ఇతర సముద్ర మె?క్కలు మనిషి విడుదల చేసిన 30 శాతం కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చుకొని ప్రాణవాయువుగా మార్చుతున్నాయని తెలుసుకోవాలి. సముద్రాలతో భూఉపరితల వాతావరణం నియంత్రించబడుతుంది. ఉపరితల గాలులు మరియు వాటర్ కరెంట్లతో భూమి ఉపరితలంపై జీవులకు అనువైన వాతావరణం నెలకొంటుంది. సముద్ర ఆహారంతో ప్రజారోగ్యమే కాకుండా మిలియన్ల ప్రజలకు జీవనోపాధి కల్పించబడుతున్నది. సాలీన సముద్ర ఆధార వ్యాపారం ద్వారా 282 బిలియన్ డాలర్ల ఆదాయం వస్తున్నదని అర్థం అవుతున్నది. సముద్ర జలాల్లోని 91 శాతం జీవుల ఉనికి నేటికీ తెలియదనే వాస్తవం ఆశ్చర్యాన్ని కలిస్తున్నది. సముద్రాల ఇతర ప్రయోజనాల్లో ఉపరితల వ్యాపారం, రవాణ, పవర్ జనరేషన్, క్రీడలు, పర్యాటకం, ఖనిజ సంపద, ఇంధనం లాంటి పలు అంశాలు కూడా ఉన్నాయి. జీవ వైవిధ్యం, ప్రాణికోటి మనుగడను సుసాధ్యం చేయడంలో సముద్రాల ప్రాధాన్యతను చర్చించే నిమిత్తం ప్రతి ఏట 08 జూన్ రోజున 'ప్రపంచ మహాసముద్రాల దినం (వరల్డ్ ఓసియన్స్ డే)' నిర్వహించుట జరుగుతున్నది. ప్రపంచ మహాసముద్రాల దినం-2021 నినాదంగా 'మహాసముద్రాలు : జీవులు మరియు జీవనోపాధులు (ది ఓసియన్ : లైఫ్ అండ్ లైవ్లీవుడ్)' అనే అంశాన్ని తీసుకొని, సముద్ర జీవరాసులతో మానవాళికి ఉన్న సంబంధాలను చర్చించుట జరుగుతుంది. మానవాళి సంక్షేమానికి తన వంతు బాధ్యతలను నిస్వార్థంగా నిర్వహిస్తున్న సముద్రాలకు కృతజ్ఞతలను తెలియజేసుకుంటూ, సముద్రాల సహజత్వాన్ని మరియు సముద్ర జీవుల పరిరక్షణకు పూనుకోవాలనే సందేశాన్ని ఇవ్వడం జరుగుతుంది.

భూమిపై ఉన్న అత్యధిక జీవ వైవిధ్యత సముద్ర జలాల్లోనే ఉన్నది. దాదాపు ఒక బిలియన్ ప్రపంచ ప్రజలకు ప్రోటీన్ ఆహారంగా సముద్ర జీవులు ఉపయోగపడుతున్నాయి. 2030 నాటికి సముద్ర ఆధార ఆర్థిక వ్యవస్థ ద్వారా 40 మిలియన్ల ప్రజలు జీవనోపాధిని పొందుతారని అంచనా వేస్తున్నారు. నేటికి మానవుని దురాశ వల్ల 90 శాతం పెద్ద చేపలు అంతరించాయని, 50 శాతం కోరల్ రీఫ్స్ విధ్వంసానికి గురి అయ్యాయని తెలుస్తున్నది. సముద్రాల కాలుష్యాలలో విష రసాయనాలు, ప్లాస్టిక్, చమురు లీకేజీలు, పారిశ్రామిక మరియు వ్యవసాయ వ్యర్థాలు, మురుగు నీరు లాంటివి ముఖ్యమైనవిగా తెలుపబడింది. సముద్రాలలో చెపల కన్న ప్లాస్టిక్ వ్యర్థాలు అధికంగా 8 మెట్రిక్ టన్నులు ఉన్నాయని, ప్రతి ఏటా 17.6 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ సముద్రాలలో కలుస్తున్నదని అంచనా. సముద్రాలను పరిరక్షించడం మరియు సముద్రాలతో మానవాళి సమతుల్యత సాధించడం మన తక్షణ కర్తవ్యంగా భావించాలి. 1992లో 'రియో డి జనేరో'లో జరిగిన 'ఎర్త్ సమిట్'లో తీసుకున్న నిర్ణయం మేరకు ఐరాస మరియు సముద్ర చట్టాల సమన్వయంతో ప్రపంచ మహాసముద్ర దినం పాటించుట జరుగుతుంది. భూతాపం వల్ల 2040 నాటికి మంచుకొండలు కరిగి సముద్ర మట్టం 2 అడుగులు, 2050 నాటికి 3 అడుగులు పెరిగి అనేక ద్వీపాలు మునిగి పోవడం, భూఉపరితలం మునగడంతో మానవాళి ఉనికికే అత్యంత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడనున్నాయని తెలుస్తున్నది. సముద్ర జలాల్లో అతిగా చేపలు పట్టడం, ఆమ్లగుణం పొందడం, సముద్ర జలాలు కలుషితం కావడం, సముద్ర జీవుల ఉనికికే ప్రమాదం వాటిల్లడం లాంటి చర్యలతో మనిషి సముద్రాల సమతుల్యతను దెబ్బ తీయడం జరుగుతున్నది. మహాసముద్రాలు భూమాత మరియు జీవరాసులకు రక్షణ కవచమని, సాగరాన్ని అలక్ష్యం చేస్తే జీవావరణం నిర్జీవం అవుతుందని గుర్తెరిగి సముద్ర జలాలను దేవతగా పూజిస్తూ, మనవాళి ఉనికికి పునాదులు వేసుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

పోలింగ్ స్టేషన్లలో వ్యాక్సినేషన్ : సీఎం కేజ్రీవాల్

న్యూఢిల్లీ, జూన్ 7: ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కొత్త కార్యక్రమాన్ని చేపట్టారు. జహా వోట్.. వహా వ్యాక్సినేషన్ అన్న ప్రచారాన్ని ఆయన మొదలుపెట్టారు. నగరంలోని పోలింగ్ స్టేషన్లలో వ్యాక్సిన్ ఇవ్వనున్నారు. దీని కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని సీఎం కేజ్రీ తెలిపారు. ఇవాళ ఆయన మాట్లాడుతూ మరో నాలుగు వారాల్లోగా 45 ఏళ్లు దాటినవారందరికీ వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మీరెప్పుడు ఓటు వేసే పోలింగ్ బూత్‌కు వెళ్లి, అక్కడ వ్యాక్సిన్ తీసుకోవాలని ఆయన సూచించారు. వ్యాక్సిన్ సెంటర్లకు ఎక్కువగా ప్రజలు రావడం లేదని సీఎం అన్నారు. రానున్న రెండు రోజుల్లో బూత్ లెవల్ ఆఫీసర్ల బృందం ఇంటింటికి వెళ్లందని, వ్యా?సిన్ తీసుకోనివారికి టీకా స్టాట్ ఇస్తామని ఆయన తెలిపారు. వ్యాక్సిన్ తీసుకోని వారిని బీఎల్‌వో ఆఫీసర్లు గుర్తిస్తారన్నారు. 70 వార్డుల్లో నేటి నుంచే ఆ ప్రచారాన్ని మొదలుపెడుతున్నట్లు సీఎం కేజ్రీవాల్ తెలిపారు.

వైద్యశాల అభివృద్ధికి కలసికట్టుగా కృషి చేద్దాం

రాజన్న సిరిసిల్ల, జూన్ 7(నేటినిజం ప్రతినిధి): ఉచిత నాణ్యమయిన వైద్యానికి మారుపేరుగా వేములవాడ వైద్యశాల అభివృద్ధికి కలసికట్టుగా కృషి చేద్దామని వేములవాడ ఎమ్మెల్యే రమేశ్ బాబు అన్నారు .సోమవారం మొట్టమొదటి వేములవాడ పరిధిలోని వంద పడకల వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం చైర్మెన్ , ఎమ్మెల్యే రమేశ్ బాబు అధ్యక్షతన జరిగింది . ఎమ్మెల్యే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. నియోజకవర్గ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యం తో ధార్మిక క్షేత్రంలో నిర్మించిన ప్రాంతీయ ప్రభుత్వ ఆస్పత్రి ప్రభుత్వ ప్రత్యేకచొరవతోఅందుబాటులోకి వచ్చిందని అన్నారుపలువురు అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ పేదలు మధ్యతరగతి కుటుంబాలందరికి అత్యంత అవసరమున్న వైద్యశాల స్థాపించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ , మంత్రివర్యులు కె టి ఆర్ . శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు కి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత పరిస్తితులకు అనుగుణంగా 50 పడకలను కోవిడ్ వ్యాధిగ్రస్తులకు కేటాయించడం హర్షనీయమని ఈ ప్రాంత ప్రజలకు అది ఒక భరోసా ఇస్తుందని, తామంతా వచ్చె కాలంలొ వైద్యశాల అభివృద్ధికి సంపూర్నంగా సహకరిస్తామని తెలియజేసారు. ప్రస్తుత అర్బన్ సెంటర్ కార్యక్రమాలు, ఫిజీషియన్, వ్యాక్సినేషన్ తొ పాటు అంచెలంచలుగా ప్రసూతి, పిల్లలు, ఇ ఎన్ టి, డెంటిస్టు తదితర సేవలను అందించడం జరుగుతుందని.వేములవాడ ఇంచార్జి సూపరింటెండెంట్ డా. మహేష్ రావు తెలిపారు. ఈ సమా వేశంలో మున్సిపల్ చైర్పర్సన్ .రామతీర్థపు మాధవి రాజు, జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్ రావు, వివిధ మండలాల ఎంపీపీలు బూర వజ్రవ్వ బాబు, బైరగొని లావణ్య రమేష్, గంగం స్వరూప మహేష్, . జడ్ పి టి సి లు ఎస వాణి తిరుపతి, మ్యాల రవి, నాగం భూమయ్య, సిరిసిల్ల ఆసుపత్రి సూపరిడెంట్ మురళీధర్ రావు,మున్సిపల్ కమిషనర్ శ్యాం సుందర్ రావు కౌన్సిలర్ నీలం కల్యాణి శేఖర్, ల యన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డా. నాగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రేకుర్తి మైనార్టీ బాలికల గురుకులంలో డ్రా పద్ధతి ద్వారా విద్యార్థుల ఎంపిక

రాజన్న సిరిసిల్ల, జూన్ 7(నేటినిజం ప్రతినిధి): 2021-2022 విద్యా సంవత్సరానికి గాను 5, 6, 7, 8వ తరగతుల్లో ప్రవేశాల కోసం సోమవారం నగరంలోని రేకుర్తి బాలికల గురుకుల పాఠశాల-1 లో లక్కీ డ్రా పద్ధతి ద్వారా విద్యార్థుల ఎంపిక కార్యక్రమం మైనార్టీ పాఠశాలల జిల్లా విజిలెన్స్ అధికారులు మహమ్మద్ అక్రమ్ పాషా, శౌకత్ అలీ, ప్రిన్సిపాల్ మోనిక సోనీల పర్యవేక్షణలో జరిగింది.

ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులను ఆయా తరగతులకు డ్రా పద్ధతి లో ఎంపిక చేసి, ఎంపికైన వారి ధ్రువపత్రాలను పరిశీలించి ధ్రువీకరించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ మోనిక సోనీ తెలిపారు. 5వ తరగతిలో 80 సీట్లకు గాను 183 మంది, 6వ తరగతి లో 16 సీట్లకు 34 మంది, 7వ తరగతి లో 37 సీట్లకు 18 మంది, 8వ తరగతి లో 16 సీట్లకు 30 మంది విద్యార్థినిలు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోగా డ్రా పద్ధతిలో విద్యార్థినిల ఎంపిక ప్రక్రియ జరిగిందన్నారు. ఎంపికైన వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ ఫహీమున్నిసా బేగం, బోధన ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సముద్రం మధ్య నుంచి రోగిని వేగంగా, విజయవంతంగా ఆసుపత్రికి తరలించిన భారతీయ తీర రక్షకదళం

న్యూఢిల్లీ, జూన్ 7:గోవా నుంచి, సముద్ర-ఆకాశ సమన్వయ వైద్య సాయాన్ని భారతీయ తీర రక్షకదళం (ఐజీసీ) వేగంగా చేపట్టింది. ఆదివారం ఉదయం 4.30 గం.కు ముంబయిలోని సముద్ర సహాయక సమన్వయ కేంద్రానికి సమాచారం వచ్చింది. 50 ఏళ్ల కొరియా జాతీయుడు, ఎంటీ ఎలిమ్ నౌక కెప్టెన్‌కు అత్యవసర వైద్య సాయం అవసరమైందన్నది ఆ సమాచారం సారాంశం. ఆ సమయంలో గోవా తీరానికి నైరుతి దిశలో 109 నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న నౌకకు ఆ సమాచారాన్ని పంపి, గోవా దిశగా పంపారు. అదే సమయంలో, రోగి తరలింపు కోసం వేగవంతమైన సహాయక ఆపరేషన్‌కు గోవాలోని తీర రక్షకదళ జిల్లా ప్రధాన కార్యాలయం ప్రణాళిక రచించింది.

ఉదయం 5.30 గం.కు ఐసీజీకి చెందిన సి-158 నౌక గోవా నుంచి బయల్దేరి, ఎంటీ ఎలిమ్‌తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపింది. రోగిని వేగంగా తీసుకొచ్చేందుకు, గోవాలోని తీర రక్షకదళ వాయు స్థావరం నుంచి చేతక్ హెలికాప్టర్ కూడా బయల్దేరింది. బలమైన రుతుపవన గాలుల మధ్యే ప్రయాణించిన చేతక్ హెలికాప్టర్ లక్షిత నౌకను చేరింది. వాయుదళ డైవర్ సాయంతో రోగిని హెలికాప్టర్‌లోకి చేర్చారు. గోవాలోని వాస్కోలో ఉన్న ఎస్ఎంఆర్‌సీ ఆసుపత్రికి సురక్షితంగా చేర్చారు. రోగి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది.

గులాబీ గూటికి తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు?

హైదరాబాద్ , జూన్ 7:తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ గులాబీ కండువ కప్పుకోనున్నారా? టీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. రమణకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి పార్టీలోకి చేర్చుకునేందుకు సీఎం కేసీఆర్ ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ మేరకు ఎల్.రమణతో మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు సంప్రదింపులు జరిపినట్టు తెలుస్తోంది. త్వరలో ఇద్దరి మధ్యా మరో భేటీ జరగనుంది. ఇప్పటికే రమణతో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడారు. పద్మశాలి సామాజికవర్గానికి చెందిన ఎల్.రమణకు బీసీ వర్గాల్లో మంచి గుర్తింపు ఉంది. ఈటల రాజీనామాతో ఖాళీ అయిన బీసీ నాయకుడి స్థానాన్ని మరొక బీసీ నేతతోనే భర్తీ చేయడానికి టీఆర్ఎస్ అధిష్ఠానం వ్యూహ రచన చేస్తోంది. అంతేకాదు రమణకు మంత్రి పదవి కూడా ఇవ్వనున్నారని ప్రచారం జరుగుతోంది.

ఉమ్మడి ఏపీలో చంద్రబాబు క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేసిన ఎల్.రమణ.. రాష్ట్ర విభజన తర్వాత నుంచి టీటీడీపీ అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. ఎల్.రమణతో పాటు పలువురు టీడీపీ నాయకులు టీఆర్ఎస్‌లోకి వెళ్లనున్నారని సమాచారం. ఈ నెల 3న ఎమ్మెల్యే కోటాలోని ఆరు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయ్యాయి. కోవిడ్ కారణంగా వాటి ఎన్నికల ఆలస్యమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్.రమణకు ఎమ్మెల్సీ ఆఫర్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఉత్తర తెలంగాణలో కీలకమైన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పట్టుకోల్పోకుండా ఉండేందుకు టీఆర్ఎస్ అధిష్ఠానం వ్యూహ రచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఏకంగా టీటీడీపీ అధ్యక్షుడిని తమ పార్టీలో చేర్చుకునేందుకు సిద్ధమయినట్లు ప్రచారం జరుగుతోంది.ఇప్పటికే తెలంగాణ టీడీపీకి చెందిన అనే మంది అధికార టీఆర్ఎస్ పార్టీలో చేరారు. తలసాని, ఎర్రబెల్లి లాంటి వారు మంత్రులు కూడా అయ్యారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ టీడీపీ రెండు చోట్లు విజయం సాధించింది. అది కూడా ఖమ్మం జిల్లాలోనే. అయితే, టీఆర్ఎస్ నుంచి గెలిచిన సండ్ర వెంటక వీరయ్య, మచ్చ నాగేశ్వరరావులు ఇప్పటికే గులాబీ కండువ కప్పుకున్నారు. దీంతో అసెంబ్లీ టీడీపీ నుంచి ప్రాతినిధ్యం వహించే సభ్యుడు లేకుండాపోయాడు. ఇక పార్టీలో ఎల్.రమణ సహా అతి కొంది మంది మాత్రమే మిగిలారు. ఇక వీరు కూడా టీఆర్ఎస్ పార్టీలో చేరితే ఇక తెలంగాణలో టీడీపీ శాశ్వతంగా భూస్తాపితం అయినట్లే అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

ఏపీలో కర్ఫ్యూ వేళల్లో సడలింపులు

అమరావతి, జూన్ 7:ఏపీలో కఠిన కర్ఫ్యూ మంచి ఫలితాలు ఇస్తోంది. దీంతో మరో 10 రోజుల పాటు కర్ఫ్యూను ప్రభుత్వం పొడిగించింది. ఈ నెల 10తో కర్ఫ్యూ గడువు ముగుస్తుండటంతో ఈనెల 20 వరకు కర్ఫ్యూను పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే ప్రస్తుతం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకే కర్ఫ్యూ సడలింపులు ఇవ్వగా ఇకపై మధ్యాహ్నం 2 గంటల వరకు సడలింపులు ఇచ్చింది. దీనిపై కాసేపట్లో అధికారిక ప్రకటన రానుంది. మరోవైపు ప్రభుత్వ కార్యాలయాల పనిదినాలు ఉ.8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు కొనసాగనున్నాయి.

తాజాగా ఏపీలో కరోనా కేసులు భాగానే కట్టడి అవుతున్నాయని.. మరింత అప్రమత్తంగా ఉంటే పూర్తిగా కట్టడి సాధించవచ్చని సీఎం జగన్ అభిప్రాయపడినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కర్ఫ్యూను మరో 10 రోజుల పాటు ప్రభుత్వం పొడిగించింది. వారం రోజుల కిందటి వరకు ఏపీలో ప్రతి రోజూ 20 వేలకు పైగా మంది కరోనా బారిన పడే వారు. కానీ ప్రస్తుతం పరిస్థితిలో మార్పు కనిపించింది. నిలకడగా పది వేల లోపే కేసులు నమోదు అవుతూ ఉన్నాయి. అయితే మరణాల సంఖ్య మాత్రం ఊహించిన స్థాయిలో తగ్గడం లేదు. 90కు అటు ఇటుగా నమోదవుతూనే ఉన్నాయి. అందుకే కర్ఫ్యూను మరింత కాలం పొడిగించడమే మేలని అభిప్రాయానికి సీఎం జగన్ వచ్చినట్టు తెలుస్తోంది.

బీపీఎల్ కుటుంబాలన్నిటికీ కరోనా,బ్లాక్ ఫంగస్ చికిత్స ఉచితంగా అందించాలి .కాంగ్రెస్ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్

రాజన్న సిరిసిల్ల, జూన్ 7(నేటినిజం ప్రతినిధి): సీఎం కేసీఆర్ ఇప్పటికైనా కళ్లు తెరిచి బీద ప్రజలకు ఆదుకోవాలని,అలాగే బీపీఎల్ కుటుంబాలన్నిటికీ కరోనా బ్లాక్ ఫంగస్ వ్యాధులకు ప్రభుత్వం ఉచిత చికిత్స అందించాలని కాంగ్రెస్ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు .తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్ గౌడ్ పిసిసి కార్యదర్శి ఆది శ్రీనివాస్ డిసిసి అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్ సత్యాగ్రహ దీక్ష చేపట్టడం జరిగింది. .ఈ సందర్భంగా కాంగ్రెస్ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కరోనా వల్ల మృతి చెందిన కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ప్రకటించాలిని, ప్రైవేట్ ఆసుపత్రులలో కరోనా వైద్యానికి అధిక బిల్లులు చెల్లించిన వారికి ప్రభుత్వం రీయింబర్స్ మెంట్ ఇవ్వాలిని కోరారు కరోనా వల్ల తల్లి లేక తండ్రిని కోల్పోయిన పిల్లల సంరక్షణ, విద్య, వివాహాము, భాధ్యతలు ప్రభుత్వమే తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల వేములవాడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సంగీత శ్రీనివాస్ ,సాగరం వెంకటస్వామి,జిల్లా అధికార ప్రతినిధి నాగుల విష్ణు ,బిసి సెల్ అధ్యక్షులునాగుల రాము ,కాంగ్రెస్ కోనరావుపేట మండల అధ్యక్షుడు ఫిరోజ్ పా షా , కాంగ్రెస్ నాయకులు కనికరపు రాకేశ్ ,జగన్మోహన్ రెడ్డి, గుటె రుక్మిణి,తాళ్లపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

పోలీసుల సంక్షేమమే మా లక్ష్యం : సీపీ అంజనీ కుమార్

హైదరాబాద్ , జూన్ 7: పోలీసుల సంక్షేమమే తమ లక్ష్యమని నగర పోలీసు కమిషనర్ అంజనీ కుమార్ స్పష్టం చేశారు. పెట్లబుర్జు పోలీసు శిక్షణా కేంద్రంలో ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ సెంటర్‌ను సీపీ సోమవారం పరిశీలించారు. వ్యాక్సిన్ కోసం వచ్చిన పోలీసుల కుటుంబాలను అంజనీ కుమార్ ఆప్యాయంగా పలుకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సిటీ పోలీసుల రక్షణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కరోనా వైరస్ కట్టడి కోసం పోలీసులంతా శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కరోనా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతేనే బయటకు వెళ్లాలని సీపీ విజ్ఞప్తి చేశారు

ప్రముఖ డిజిటల్ చెల్లింపుల సంస్థ క్యాష్ ఫ్రీలో ఎస్‌బిఐ పెట్టుబడులు

హైదర్‌బాద్, జూన్ 7: భారతదేశపు ప్రముఖ డిజిటల్ చెల్లింపులు మరియు బ్యాంకింగ్ టెక్నాలజీ సంస్థ అయిన క్యాష్‌ఫ్రీ, భారతదేశపు అతిపెద్ద రుణదాత అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బిఐ తమ సంస్థలో పెట్టుబడులు పెట్టినట్లు ఈ రోజు ప్రకటించింది. చెల్లింపుల డిజిటల్ మోడ్‌లను ప్రోత్సహించాలనే వారి దృష్టిని ఈ చర్య బలోపేతం చేస్తుంది.చెల్లింపుల ఆవిష్కరణలో అధినేతగా ఉన్న క్యాష్‌ఫ్రీ భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న 100,000 వ్యాపారాలకు ఒకే ఇంటిగ్రేషన్ ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లింపును అంగీకరించడానికి మరియు పంపిణీ చేయడానికి వీలు కల్పించే పూర్తి-స్టాక్ చెల్లింపుల పరిష్కార వేదికను అందిస్తుంది. ప్రస్తుతం భారతదేశంలోని ప్రముఖ చెల్లింపు సేవా సంస్థలలో ఒకటిగా ఉన్న క్యాష్‌ఫ్రీ ఏటా 20 బిలియన్ డాలర్ల విలువైన లావాదేవీలను ప్రాసెస్ చేస్తుంది. భారతదేశంలోనే కాకుండా, యుఎస్ఎ, కెనడా మరియు యుఎఇతో సహా ఎనిమిది దేశాలలో క్యాష్‌ఫ్రీ యొక్క ఉత్పత్తులు ఉపయోగించబడుతున్నాయి. "దేశం యొక్క విశ్వసనీయ మరియు ప్రముఖ రుణదాత ాఎ తో మా భాగస్వామ్యం గురించి మేము సంతోషిస్తున్నాము. భారతదేశం యొక్క అతిపెద్ద బ్యాంక్ నుండి పెట్టుబడి క్యాష్‌ఫ్రీ యొక్క ఆవిష్కరణపై నమ్మకాన్ని మరియు మేము చెల్లింపుల వ్యాపారాన్ని వేగంగా పెంచుతున్న విధానాన్ని చూపిస్తుంది. చెల్లింపుల పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో క్యాష్‌ఫ్రీ పాత్రను ఇది నొక్కి చెబుతుంది, ఇది చెల్లింపులను సేకరించడానికి మరియు పెరుగుతున్న వ్యాపారాలకు చెల్లింపులు చేయడానికి వేగవంతమైన మరియు సులభమైన మార్గాన్ని అనుమతిస్తుంది. ఆర్థిక వ్యవస్థను డిజిటలైజ్ చేయడానికి మేము కృషి చేస్తున్నప్పుడు, భారతీయ వ్యాపారాలలో డిజిటల్ లావాదేవీలకు ఏకరూపత, పారదర్శకత మరియు తక్కువ వ్యవధిలో పని పూర్తయ్యే సమయాన్ని తీసుకురావడానికి మేము కట్టుబడి ఉన్నాము. కస్టమర్ అనుభవం మరియు ఉత్పత్తి ఆవిష్కరణలపై మేము దృష్టి సారించడం వలన పెట్టుబడి మా వృద్ధి వ్యూహంతో సరిగ్గా సరిపోతుంది" అని క్యాష్‌ఫ్రీ సహ వ్యవస్థాపకుడు ఉ అఖా ఆకాష్ సిన్హా చెప్పారు. చెల్లింపులలో అగ్రగామి అయిన పేపాల్ ద్వారా, క్యాష్‌ఫ్రీకి అపిస్ పార్ట్నర్స్, స్మైల్‌గేట్ మరియు వై కాంబినేటర్ మద్దతు ఉంది. ఇకామర్స్ చెల్లింపు సేకరణ, విక్రేత చెల్లింపులు, మార్కెట్ స్థావరాలు వంటి వివిధ వ్యాపార చెల్లింపు అవసరాలకు జోమాటో, క్రెడ్, నైకా, డెలివరీ, అక్కో, షెల్ వంటి వ్యాపారాలు క్యాష్‌ఫ్రీని ఉపయోగిస్తాయి

ఆనందయ్య 'కె' మందుకు హైకోర్టు అనుమతి

అమరావతి, జూన్ 7:ఆనందయ్య 'కె' మందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. గతంలో కె మందు పంపిణీపై అనుమతిని ప్రభుత్వం నిరాకరించింది. అయితే, కరోనా బాధితులకు తక్షణమే కె మందును పంపిణీ చేయాలంటూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కంటి చుక్కల మందుకు సంబంధించి రెండు వారాల్లో నివేదిక అందించాలని ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 21కి వాయిదా వేసింది.

మరోవైపు కంట్లో వేసే మందుకు సంబంధించిన నివేదికలు రావాల్సి ఉన్నాయంటూ గతంలో ఏపీ ప్రభుత్వం కె మందుకు అనుమతిని ఇవ్వలేదు. ఈ మందును కమిటీ ముందు చూపించలేదు కాబట్టి దీనికి ఏపీ ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. ఆనందయ్య ఇచ్చే పి, ఎల్, ఎఫ్ మందులకు మాత్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీసీఆర్ఏఎస్ నివేదిక ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఆనందయ్య ఇస్తున్న మిగిలిన మందుల వల్ల హాని లేదని నివేదికలు తేల్చాయి. సీసీఆర్ఏఎస్ నివేదిక ప్రకారం ఆనందయ్య మందు వాడితే హాని లేదని నివేదికలు స్పష్టం చేశాయి.

జులై 8న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆవిర్భావం

హైదరాబాద్ , జూన్ 7:తెలంగాణలో రాజన్న రాజ్యమే లక్ష్యంగా పార్టీ పెట్టబోతున్న వైఎస్ షర్మిల.. ఇందుకు సంబంధించిన పనులు పూర్తి చేసుకుంటున్నారు. 'వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ' పేరుతో షర్మిల పార్టీని స్థాపించబోతున్నారు. ఇప్పటికే ఈ పేరులో కేంద్ర ఎన్నికల సంఘానికి రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ ప్రక్రియ నేటితో ముగిసినట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది.

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పేరుపై తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఎన్నికల సంఘానికి వైఎస్ విజయమ్మ లేఖ రాశారని ఆ పార్టీ సమన్వయ కర్త రాజగోపాల్ చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా జులై 8న కొత్త పార్టీ ఏర్పాటుకు ముహూర్తం ఖరారు చేసుకున్నట్లు ఆయన అధికారికంగా ప్రకటించారు. వైఎస్సార్ సంక్షేమ పాలనను తెలంగాణలో మళ్లీ తీసుకు వస్తామని తెలిపారు.

వైఎస్ఆర్ ఆశయాలు, ఆలోచనలు ప్రతిబింబించేలా వైఎస్సార్ తెలంగాణ పార్టీని స్థాపిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకూ పార్టీ పేరుపై ఎటువంటి అభ్యంతరాలు రాలేదని చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అధికారికంగా దీనిపై సంబంధిత పత్రాలు తమకు అందాక పార్టీకి సంబంధించిన మరిన్ని వివరాలు ప్రకటిస్తామని చెప్పారు. పార్టీ ఆవిర్భావానికి అన్ని రకాల ఏర్పాట్లను సంబంధించిన ఏర్పాట్లను ఇప్పటికే తాము ప్రారంభించినట్లు వెల్లడించారు.

వచ్చే నెలలో దుబ్బాకలో డబుల్ బెడ్రూం ఇ